ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 14 అక్టోబరు 2024 | 5







లక్.. కిక్! దక్కేదెవరికో..

నేడు 125 మద్యం షాపులకు లాటరీ

ఐదేళ్లుగా వెయిటింగ్.. ఎప్పుడెప్పుడు మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతిస్తుందా.. దరఖాస్తులు చేద్దామా అని.. ప్రభుత్వం మారడంతో ఆ ఎదురుచూపులు ఫలించాయి. 125 షాపులకు ఏకంగా 4384 దరఖాస్తులు అందాయి.. ఫీజు రూపేణా రూ.87.68 కోట్లు అందింది. కొన్ని గంటల్లోనే ప్రైవేటు మద్యం షాపులు తెరుచుకోనున్నాయి.. ఈ కొన్ని గంటల్లోనే ఎవరు అదృష్టవంతులనేది తేలిపోనుంది. ఎందుకంటే సోమవారం ఉదయం 8గంటల నుంచి డ్రా తీయనున్నారు. దీంతో లక్.. కిక్ ఎవరిదో తేలిపోతుంది.. 16వ తేదీ నుంచి షాపులు తెరుచుకోనున్నాయి.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కొత్త మద్యం షాపుల కిక్కు ఎవరికి దక్కుతుందోగానీ పోటీ మాత్రం ఫుల్‌గా ఉంది. జిల్లాలో 125 మద్యం షాపులను నోటిఫై చేయగా 4,384 దరఖాస్తులు అందాయి. అంటే ఒక్కో షాపునకు సరాసరిన గరిష్ఠంగా 35 దరఖాస్తులు అందాయి. రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఒక్కో షాపును లాటరీ ద్వారా కేటాయిస్తారు. శనివారం దసరా, ఆదివారం సెలవు రోజైనా ఈ రెండు రోజులు కూడా జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి లావణ్య నేతృత్వంలో జిల్లాలోని ఎక్సయిజ్ సిబ్బంది లాటరీకి అవసరమైన కసరత్తు పూర్తిచేశారు. అత్యంత పారదర్శకంగా విమర్శలకు తావు లేకుండా పకడ్బందీగా లాటరీ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. జాయింట్ కలెక్టర్, ఎక్సైజ్ అధికారుల స్వీయ పర్యవేక్షణలో లాటరీ జరగనుంది. ప్రవేశ అనుమతి ఉన్న వారినే లోపలికి అనుమతించనున్నారు. ఎస్పీ నరసింహ కిషోర్ బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. 14న షాపుల కేటాయింపు తర్వాత 15న స్టాకు తరలింపు తదుపరి ప్రక్రియ పూర్తి చేసి 16 నుంచి ప్రైవేటు విధానంలో కొత్త మద్యం షాపులు అందుబాటులోకి రానున్నాయి.

ఆఫ్‌లైన్‌లోనే ఎక్కువ

ప్రభుత్వం పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేసే విధానంలో భాగంగా ఆన్‌లైన్, హైబ్రిడ్, ఆన్‌లైన్ విధానాల్లో మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించింది. అయితే ఆఫ్‌లైన్‌లోనే ఎక్కువ దరఖాస్తులు అందాయి. ఆఫ్‌లైన్‌లో 2970 దరఖాస్తులు అందగా..ఆన్‌లైన్‌లో 1414 దరఖాస్తులు అప్‌లోడ్ చేశారు.కొన్ని చోట్ల అప్పుడే సిండికేటు మాయ మొదలైనట్టు తెలుస్తోంది. ఎక్సయిజ్ కార్యాలయాలకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన వాళ్లను ఆయా కార్యాలయాల వద్ద తిష్ఠ వేసిన సిండికేటుదారులు బెదిరించిన సంఘటనలు ఉన్నాయి.ఈ కారణంతోనే పలు నియోజకవర్గాల్లో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లో ఓ ఎనిమిది మంది కలిసి 'వాసి' పరీక్షించుకుంటున్నారు. సిండికేటు వల్ల ఇటు దరఖాస్తుల సంఖ్య తగ్గ డమే కాకుండా షాపులు దక్కించుకున్న వాళ్లలో కొత్త వారు తక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.



లాటరీ సాగేదిలా : మద్యం లాటరీ జరిగే విధానం పరిశీలిస్తున్న ఎక్సయిజ్ సూపరింటెండెంట్ లావణ్య

నాకే దక్కాలి దేవుడా!

జిల్లాలోని పలువురు దరఖాస్తుదారులు తమకు లాటరీలో షాపులు దక్కాలని కోరుతూ ఆదివారం తమ ఇష్టదైవాలకు కుటుంబ సపరివార సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలు, మసీదులు, ఆలయాల వద్ద ఈ ట్రెండ్ నడిచింది. దరఖాస్తు, డీడీ జిరాక్సు కాపీలను దేవుడి విగ్రహం, చిత్రపటం వద్ద ఉంచి ప్రార్థించారు. కోరుకొండ నరసింహస్వామి దేవాలయంలో ఈ పూజల కోసం సామాన్య భక్తులను సుమారు గంటపాటు దర్శనానికి అనుమతించక పోవ డంపై భక్తుల నుంచి ఆగ్రహం వ్యక్తమైం ది.ఇక్కడ మధ్యాహ్నం 12 గంటల వరకే దర్శనం ఉంటుంది. దీంతో భక్తులు ఆందోళన చెందారు.దీంతో అసలు విషయం బయటకు వచ్చింది.

గోపాలపురంలో పోటీ ఫుల్..

అత్యధికంగా గోపాలపురం మండలంలోని 54వ షాపునకు 68 మంది, దేవరపల్లి మండలంలోని 45వ షాపునకు 66 మంది పోటీదారులు ఉన్నారు. అత్య ల్పంగా అనపర్తి మండలంలోని 34వ షాపునకు 13, 33కి 15 దరఖాస్తులు మాత్రమే అందాయి. రాజమహేంద్రవరంలోని 28 దుకాణాల్లో 51వ నెంబరు మినహా ఏ షాపు కూడా 30 అంకెకు చేరువకాలేదు. రూరల్‌లోనూ అదే ట్రెండ్ కనిపించింది. రాజమహేంద్ర వరంలో 2వ నెంబరు షాపునకు 19 మంది దరఖాస్తు దారులు మాత్రమే ఉన్నారు. జిల్లా కేంద్రంలో దరఖా స్తుల సంఖ్యను చూస్తే సిండికేట్ కావడంతోనే ఇలా జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు, అనపర్తి మండలాల్లో కనీసం 20 చొప్పున కూడా దరఖాస్తులు అందలేదు. అనపర్తిలో మద్యం వ్యాపారులు సిండికేట్ అయినట్టు తెలుస్తోంది.రంగంపేట ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని దుకాణాలకు తక్కువ దరఖాస్తులు వచ్చాయి. అనపర్తిలో ఒక దుకాణానికి 13, మరొక దుకాణానికి 15, మరో దుకాణానికి 16, మరోదానికి 17 కొన్నింటికి 18 దరఖాస్తులు వచ్చాయి. గోపాలపురం నియోజకవర్గంలోనే పోటీ అధికంగా ఉంది. కొవ్వూరు, నిడదవోలులో కూడా కొన్ని దుకాణాలకు పోటీ కనిపించింది.

మొదటి డ్రా రాజమండ్రి అర్బన్ నుంచే..

ఆనం కళాకేంద్రంలో సోమవారం ఉదయం 8గంటలకు మొదటి డ్రా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తీస్తారని జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ లావణ్య తెలిపారు.ఒక్కో దుకాణానికి వచ్చిన దరఖాస్తుల సంఖ్యకు సరిపడా ప్లాస్టిక్ క్వాయిన్స్‌ను ఒక డబ్బాలో వేసి డ్రా తీస్తారు. ముందుగా రాజమండ్రి నార్త్ స్టేషన్ దరఖాస్తుదారులను డ్రా హాల్‌లోకి ఆహ్వానిస్తారు.చివరగా నిడదవోలు డ్రా చేసే అవకాశం ఉంది. గెజిట్‌లో ఉన్న దుకాణాల నెంబర్ల ప్రకారమే డ్రా తీయనున్నారు. ఒక్కో డ్రా తీయడానికి ఐదు నుంచి పది నిమిషాలు పట్టవచ్చు. మధ్యాహ్నంలోపు మొత్తం షాపు డ్రా ముగించే ఆలోచన ఉంది. డ్రా అయిన వెంటను విజేతలకు షాపులు కేటాయిస్తారు. 16వ తేదీ నుంచి మద్యం అమ్మకాలు మొదలవుతాయి. జిల్లాలో కొవ్వూరు, నిడదవోలు నగరపాలికల్లోని నెం.119 నుంచి 125 షాపులకు మొదటి ఏడాది రూ.55 లక్షలు,రెండో ఏడాది రూ.60.50 లక్షలుగా లైసెన్సు రుసుం నిర్ణయించగా.. మిగతా వాటికి మొదటి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ.71.50 లక్షలు లైసెన్సు ఫీజుగా నిర్ణయించారు.

- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- ఫస్ట్ రాజమండ్రి.. లాస్ట్ నిడదవోలు
- 125 షాపులకు 4384 దరఖాస్తులు
- ఆఫ్‌లైన్‌లో 2970, ఆన్‌లైన్‌లో 1414
- గోపాలపురంలో ఓ షాపునకు 68
- అనపర్తిలో ఓ దుకాణానికి 13
- దరఖాస్తుల్లో వెనుకబడిన అనపర్తి
- అంతా సిండికేటు మాయాజాలం
- నేడు షాపుల కేటాయింపు
- 16 నుంచి ప్రైవేటు షాపులు

మద్యం.. కూటమి

మద్యం వ్యాపారులు ఆవురావురుమంటున్నారు. వారికి కూటమి శ్రేణులు జతయ్యాయి. దీంతో కొన్ని చోట్ల ప్రభుత్వ ఆదాయానికి కొంత గండికొట్టగలిగారు. దరఖాస్తుకు రూ.2 లక్షల వంతున చెల్లించిన సొమ్ము ప్రభుత్వ ఖజానాకే చేరుతుంది. మళ్లీ వెను తిరిగి రాదు. జిల్లాలో 125 షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 4,384 వచ్చాయి. ఒక్కో దుకాణానికి రూ.2 లక్షల వంతున మొత్తం రూ.87.68 కోట్ల ఆదాయం వచ్చింది. ఇంకా లిక్కర్ దుకాణాలు తెరవకుండానే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చిపడింది. ఒక్కో దుకాణా నికి రూ.2 లక్షలు చెల్లించినా డ్రాలో ఎవరికి లక్కీచాన్స్ లభిస్తే వారికే దుకాణం వస్తుంది. గత వైసీపీలో లిక్కర్ షాపులను సొంత బ్రాండ్లతో ప్రభుత్వమే నిర్వహించింది.దీంతో లిక్కర్ వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు వలస పోయారు.ఏడాది కిందట బార్లను మాత్రమే వ్యాపా రులకు ఇచ్చారు. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం లిక్కర్ వ్యాపారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధా నం అమల్లోకి తేవడంతో వారిలో మళ్లీ హుషార్ కని పించింది. ఈసారి కూటమి నేతలు, వారి అనుచరులు సారాజులు కావడానికి తెగ ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వం జిల్లాల దుకాణాలకు వచ్చే దరఖా స్తులకు టార్గెట్ పెట్టడంతో కొంతవరకూ నేతల ప్రయ త్నాలు ఫలించలేదు.ఈ నేపథ్యంలో టార్గెట్‌ను మించి దరఖాస్తులు వచ్చాయి. కానీ ఇక్కడ ఎక్కువ మంది దరఖాస్తుదారులు సిండికేట్ కావడం గమనార్హం. నలు గురైదుగురు కలిసి 20 దరఖాస్తులు సమర్పించడం కొసమెరుపు. కొన్ని మండలాల్లో నేతలు తమ అనుచరులను రెండు మూడు గ్రూపులుగా విభజించి ఆయా ప్రాంతాలలోనే దుకాణాలకే దరఖాస్తు చేయించారు.చాలా చోట్ల ఎవరు డ్రాలో గెలిచినా దుకాణంలో వాటా ఇచ్చేటట్టు, లేకపోతే, కొంత డబ్బు ముట్టచెప్పేటట్టు ముచ్చట జరిగింది.ఈసారి పలువురు మహిళలు దరఖాస్తు చేయడం గమనార్హం. పాత మద్యం వ్యాపారులు కూటమి నేతలతో జత కలిపి మందడుగు వేశారు.ఇంకా డ్రా జరగకుండానే దుకాణాలు వెతికేసి, సిద్ధం చేసుకుంటున్నారు.గతంలో నడిపిన షాపులను కూడా చాలా వరకూ మాట్లాడేసుకున్నారు.

జిల్లా వ్యాప్తంగా 125 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా ఒక్కో షాపునకు పదుల సంఖ్యలో అందాయి.. మొత్తంగా 4384 దరఖాస్తులు అందాయి. అవి మండలాల వారీ ఇలా ఉన్నాయి..

దరఖాస్తులు చేశారిలా..

షాపు	దరఖాస్తులు
రాజమండ్రి అర్బన్(నార్త్)	
1	23
2	19
3	20
4	21
5	25
6	22
7	29
8	27
9	28
10	21
11	25
12	20
13	21
14	21
15	23
16	20
17	20
18	24
19	25
20	21
రాజమండ్రి అర్బన్(సౌత్)	
21	22
22	22
23	26
24	24
25	21
26	24
27	30
28	24
అనపర్తి మండలం	
29	18
30	18
31	19
32	16
33	15
34	13
బిక్కవోలు	
35	18
36	18
37	16
38	17
39	17
చాగల్లు	
40	45
41	53
42	49
43	45
దేవరపల్లి	
44	57
45	66
46	57
47	56
48	57
గోకవరం	
49	28
50	29
51	31
52	27
53	27
గోపాలపురం	
54	68
55	59
56	62
కడియం	
57	35
58	35
59	37
60	34
61	38
62	36
కోరుకొండ మండలం	
63	40
64	37
65	37
66	38
కొవ్వూరు రూరల్	
67	41
68	41
69	40
70	43
71	41
నల్లజర్ల	
72	52
73	48
74	48
75	50
76	50
77	51
నిడదవోలు రూరల్	
78	41
79	45
80	44
81	43
82	40
పెరవలి	
83	48
84	54
85	47
86	53
87	50
రాజమండ్రి రూరల్	
88	32
89	28
90	25
91	30
92	26
93	36
94	28
95	35
96	31
97	26
98	32
రాజానగరం	
99	28
100	25
101	29
102	27
103	29
104	28
105	28
రంగంపేట	
106	26
107	27
సీతానగరం	
108	54
109	52
తాళ్లపూడి	
110	43
111	45
112	45
113	50
ఉండ్రాజవరం	
114	40
115	40
116	47
117	41
118	39
కొవ్వూరు మునిసిపాలిటీ	
119	46
120	44
121	44
నిడదవోలు మునిసిపాలిటీ	
122	53
123	47
124	48
125	43

అస్తమించిన.. ఉద్యమ దీప్తి

హక్కుల పోరాట నేత సాయిబాబా కన్నుమూత

- అమలాపురంలోనే జననం.. ఇక్కడే విద్యాభ్యాసం
- అనంతరం హైదరాబాద్‌కు పయనం
- అమలాపురానికి చెందిన వసంతతో ప్రేమ వివాహం
- జిల్లాలో పౌరహక్కుల సంఘాలు, వామపక్ష నేతల నివాళి

అమలాపురం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, ఉద్యమాలతో ప్రభుత్వాలపై గళం విప్పే చైతన్యమూర్తి విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ గోకరకొండ సాయిబాబా. ఆయన శనివారం రాత్రి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందారన్న వార్త కోనసీమ వాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది.అమలాపురంలో పుట్టిన సాయిబాబా గురిం చి తెలిసిన వారెవరైనా ఆయన ఉద్యమమార్గాన్ని కొనియాడుతున్నారు. ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడే మహోన్నత వ్యక్తిగా ఆయనను కీర్తిస్తున్నారు..ఉన్నత విద్యాభ్యాసం వరకు అమలాపురంలోనే చేసిన ఆయ న ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లి సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ పూర్తిచేసి పౌర హక్కుల పోరాటాల్లో కీలకంగా మారారు. అటువంటి సాయిబాబా ఇక లేరన్న వార్తను కోనసీమ ప్రజలు జీర్ణించుకోలేపోతున్నారు.ఆయన పుట్టి పెరిగిన ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇప్పటికీ ఆయన నివాసం ఉండే వీధి,వారి అత్తవారిల్లు శిథిలస్థితికి చేరినప్పటికీ వాటిని చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు. సాయిబాబా మృతి పట్ల ప్రజా సంఘాలు కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపాలు తెలిపారు.



సాయిబాబా చదివిన హైస్కూల్

అమలాపురంలోనే జననం..

ప్రముఖ రచయిత, విద్యావేత్త, మానవహక్కుల ఉద్యమనేత, ఢిల్లీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గోకరకొండ సాయిబాబా(57) శనివారం రాత్రి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందారు. అమలాపురం పట్టణంలో గాంధీనగర్‌లో ఓ పేదరైతు కుటుంబంలో 1967లో సాయిబాబా జన్మించారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఆయన అమలాపురంలోని సెయింట్‌జాన్ హైస్కూల్‌లో టెన్త్ వరకు, ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తిచేశారు. ఐదేళ్ల వయసులోనే ఆయన వీల్‌చైర్‌కు పరిమితమయ్యారు. అమలాపురంలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే ఆయన వామపక్ష రాజకీయాల వైపు ఆకర్షితులయ్యారు. తర్వాత ఆలిండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం (ఏఐఆర్‌పీఎఫ్)లో చేరారు. గాంధీనగర్‌లో నివాసం ఉండే సాయిబాబా అమలాపురం పట్టణంలోని మైపాల వీధికి చెందిన అరిగెల వసంతను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె మంజీల ఉన్నారు. కాలేజీ చదువుల సమయంలోనే కుటుంబమంతా హైదరాబాద్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. వారి సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు సైతం హైదరాబాద్‌లోనే స్థిరపడడంతో గోకరకొండ సాయిబాబాకు సంబంధించిన సమాచారం ఇక్కడ పెద్దగా తెలియరాలేదు. వారికి సంబంధించిన దూరపు బంధువులు గోకరకొండ వంశీ అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామంలో ఉన్నారు. సాయిబాబా మరణవార్త తెలుసుకున్న తర్వాత వారితో పాటు కొందరు ముఖ్యులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అయితే సాయిబాబా వ్యక్తిత్వం, వారి కుటుంబం నేపథ్యం గురించి అమలాపురం పట్టణంలో ప్రజలంతా మంచిగానే చెబుతున్నారు. ఆయన మృతి పట్ల అమలాపురం పట్టణంలో పలు ప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాలు, వామపక్ష నేతలు ఘన నివాళులర్పించారు.

నేటి నుంచి 253 పంచాయతీల్లో పల్లె పండుగ

- జిల్లాలో 938 పనులకు రూ.83.15 కోట్లు
- సింగవరంలో ప్రారంభించనున్న మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 13 : జిల్లావ్యాప్తంగా 253 గ్రామ పంచాయతీల్లో సోమవారం నుంచి పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 253 గ్రామాల్లో 83 కోట్ల 15 లక్షల 19 వేల రూపాయల ఉపాధి హామీ నిధులు, 15 వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నిడదవోలు మండలం సింగవరం గ్రామంలో మంత్రి దుర్గేష్ రూ.30.98 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

నర్సరీలను సందర్శించిన కలెక్టర్ దంపతులు



కడియం, అక్టోబరు 13 : రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ ఎస్.ఢిల్లీరావు, కలెక్టర్ పి.ప్రశాంతి దంపతులు ఆదివారం కడియపులంక పల్ల వెంకన్న, సత్యదేవానర్సరీలను సందర్శించారు. కమిషనర్ ఢిల్లీరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలక భూమిక పోషిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో నర్సరీరైతులు పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల విన య్, పుల్లా వీర వెంకట్రావు, పుల్లా పెదసత్యనారాయణ, పుల్లా చినసత్య నారాయణ, పుల్లా వీరబాబు, బొరుసు సుబ్రహ్మణ్యం, ఉద్యాన శాఖ డీడీ దుర్గేష్, వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు.

మెడికోలకు.. వసతెలా!



- అసంపూర్తిగా మెడికల్ కాలేజీ పనులు
- హాస్టళ్ల నిర్మాణాలు నత్తనడక
- ఫస్టియర్ మెడికోల్లో ఆందోళన
- వసతి లేక అయోమయం

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 13 : రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుకునేందుకు చేరిన ఫస్టియర్ మెడికోలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. హాస్టల్స్ పక్కా భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తికాకపోవడం ఒక సమస్య అయితే.. ఇప్పటికే ఫస్టియర్ పూర్తిచేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన వారికి సరైన హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు రెండేళ్లు కావొస్తున్నా మెడికల్ కాలేజీ కాంట్రాక్టు సంస్థ బాలురు, బాలికలకు చెందిన హాస్టళ్ల పక్కా భవన నిర్మాణ పనులు నేటికీ పూర్తి చేయలేదు. దీంతో క్లాసులకు వెళ్లాలా వద్దా అని ఫస్టియర్ మెడికోలు డైలమాలో ఉన్నారు. హాస్టల్ భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగడమే దీనికి ప్రధాన కారణం. మెడిసిన్ సీట్లకు ఇటీవలే కౌన్సిలింగ్ ద్వారా ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తి చేశారు. కేవలం నలుగురైదుగురు మినహా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీలో ఫస్టియర్ విద్యార్థులంతా అడ్మిషన్లు తీసుకున్నారు. వీరికి త్వరలోనే క్లాసులు ఆరంభమవుతాయి.దసరా సెలవులు పూర్తవడంతో రెండు, మూడు రోజుల్లో హాస్టళ్లు అందుబాటులోకి రాకపోతే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.

సెకండియర్‌లోకి మెడికోలు..

గతేడాది మెడిసిన్‌లో చేరిన 150 మంది ఫస్టియర్ విద్యార్థులకు బోధనాసుపత్రి ఆవరణలో (జీజీహెచ్) తాత్కాలికంగా హాస్టల్ సౌకర్యం కల్పించారు. కొత్తగా మెడికల్ కాలేజీ మంజూరు కావడంతో అప్పట్లో ఫస్టియర్ మెడికోలు బాలురకు రెండు, బాలికలకు రెండు హాస్టల్స్ పెట్టి ఏదో ఉన్నంతలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అయితే ఏడాది గడిచినా బాలురు, బాలికల హాస్టల్స్‌కు పక్కా భవనాలు నేటికీ పూర్తికాలేదు. ఇటీవలే ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తి కావడంతో కొత్తగా మరో 150 మంది మెడికోలు కాలేజీకి రానున్నారు. ఇప్పటికే అరకొర వసతి సౌకర్యాలతో ఫస్టియర్ పూర్తి చేసిన మెడికోలు సెకండియర్‌లోకి వెళుతున్నారు. వీరితో పాటు కొత్తగా జాయిన్ అయిన మెడికోలకు హాస్టల్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. అంటే మొత్తంగా 300 మంది విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. హాస్టల్స్ నిర్మాణ పనులు ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఇది మెడికల్ కాలేజీ అధికారులకు తలనొప్పిగా మారింది.

ఎప్పటికి పూర్తయ్యేను..

రాజమహేంద్రవరంలో సుమారు రూ.490 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. రెండేళ్ల కిందటే కాలేజీ నిర్మాణ పనులు మొదలయ్యాయి. గత ప్రభుత్వంలో కాలేజీ భవనాలతో పాటు హాస్టల్స్‌కు సంబంధించిన పక్కా భవనాల నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో అప్పట్లో తాత్కాలికంగా ప్రీ ఇంజనీరింగ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మించి అక్కడే ఫస్టియర్ తరగతులు నిర్వహించారు. ఇలా మొదటి ఏడాది అడ్మిషన్లు, తరగతులు గడిచిపోయాయి. తాజాగా సెకండియర్ అడ్మిషన్లు పూర్తయ్యాయి. దసరా సెలవులు ముగియడంతో నేడో రేపో వీరంతా క్లాసులకు హాజరయ్యే అవకాశం ఉంది. వీరంతా ఎక్కడ ఉంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. హాస్టల్ భవనాల నిర్మాణ పనులు ఇదిగో అదిగో అన్న చందంగా ఉన్నాయి. కాంట్రాక్టు నిర్మాణ సంస్థ హడావిడి చేస్తున్నదే తప్ప నిర్మాణ పనులు వేగంగా చేపట్టడంలేదనే విమర్శలున్నాయి.

రెండు రోజుల్లో అందుబాటులోకి తెస్తాం..

మెడికల్ కాలేజీ హాస్టల్స్ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తికావొస్తున్నాయి. ప్రస్తుతం ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థను కోరాం. మెడికోలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్



రాజానగరంలో బతుకమ్మ ఉత్సవం

గోదావరి వాసులకు ప్రాంతీయ భేదాలు ఉండవు.. ఆచారం బాగుంటే.. ఆచరిస్తారు.. తామేంటో చెప్పకనే చెబుతారు.. ఈ చిత్రంలోనే చూడండి.. రాజానగరంలో శనివారం రాత్రి బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు.. తెలంగాణలో ఎలా ఆచరిస్తారో అలాగే చేసి చూపించారు. - రాజానగరం

పోలీస్ బాస్ ఆయుధ పూజ

రాజమహేంద్రవరం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి సందర్భంగా శనివారం ఎస్పీ నరసింహ కిషోర్ ఆయుధ పూజ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో రిజర్వు పోలీసు భవనంలోని ఆయుధాగారంలో దుర్గాదేవి చిత్రపటం వద్ద పోలీసులు వినియోగించే ఆయుధాలను ఉంచి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లాలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు, ఏఆర్ డీఎస్పీ రవి కుమార్, ఎస్‌బీ సీఐ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయే.. అబ్బాయైతే!



నల్లజర్ల, అక్టోబరు 13 : అమ్మాయే అబ్బాయైతే.. విచిత్రంగా ఉంటుంది కదూ.. నల్లజర్ల మండలం పోతవరం గన్నమనేని కుటుంబీకుల పెళ్లి వేడుకలో ఇదే జరుగుతుంది.. వధువు వరుడి వేషధారణ.. వరుడు వధువు వేషధారణ ధరించి గ్రామ దేవత గంగమ్మ తల్లి గుడికి వెళ్లడం తరతరాలుగా అనవాయితీ. గ్రామానికి చెందిన గన్నమనేని శ్రీనివాస్ కుమార్తె జ్యోతిర్నవ్య బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. ఆమెకు వైరాకు చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయించారు. శనివారం పోతవరంలో వధువు నవ్య వరుడి వేషధారణలో గుడికి వెళ్లి గంగలమ్మ తల్లిని దర్శించుకుంది.

దసరా ఉత్సవాల్లో అపశృతి

డీజే పాటలకు డ్యాన్స్ చేస్తుండగా కుప్పకూలి యువకుడి మృతి



సాయివినయ్ (పాత చిత్రం)

అమలాపురం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉత్సవంలో ఉత్సాహం ఉరకలు వేసింది. డీజే ముందు డ్యాన్సులు చేస్తూ సహచర మిత్రులతో సంబ్రమాశ్చర్యాల్లో మునిగి తేలిన ఆ యువకుడు అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. కొన్ని నిమిషాల తర్వాత తనువు చాలించిన ఈ ఘటన కొంకాపల్లిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. యువకుడి మృతి ఆ సంబరంలో పాల్గొన్న వేల మందిని కలచివేసింది. వివరాలు ఇలా ఉన్నాయి... విజయదసమి పర్వదినం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలోని కొంకాపల్లిలో శనివారం రాత్రి చెడీతాలింఖానా ఉత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామానికి చెందిన పప్పుల సాయివినయ్ (22) డీజే వద్ద డాన్సులు చేస్తుండగా సడన్‌గా కుప్పకూలిపోయాడు. అతడిని హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో అటు కొంకాపల్లి సంబరంలోను, ఇటు బండారులంకలోను విషాదఛాయలు అలుముకున్నాయి. సాయివినయ్ బీటెక్ పూర్తిచేసి ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లో ఉద్యోగంలో చేరాల్సి ఉంది. ఇంతలోనే మృత్యువాతపడడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు వర్ణనాతీతం. సాయివినయ్ మృతికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో అమలాపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేయలేనట్టు తెలిసింది.

టెంట్ కడుతుండగా గోడపై నుంచి కిందపడి...



వీర్రాఘవరెడ్డి (పాత చిత్రం)

అనపర్తి, అక్టోబరు 13: తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరులో శరన్నవరాత్రి అన్నసమారాధనలో అపశ్రుతి జరిగింది. ప్రమాదవశాత్తూ ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సత్తి గంగిరెడ్డి, ఆయన కుమారుడు వీర్రాఘవరెడ్డి (33) టెంట్ హౌస్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే అన్నసమారాధనకు టెంట్ ఏర్పాటు చేసేందుకు వెళ్లిన వీర్రాఘవరెడ్డి గోడపై నిలుచుని తాడును కట్టే క్రమంలో అదుపు తప్పి సిమెంట్ రోడ్డుపై పడిపోయాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు అనపర్తి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. వీర్రాఘవరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్టు ఎస్ఐ చెప్పారు.



వేదమూర్తి, వీరబ్రహ్మం (పాత చిత్రాలు)

గోదావరిలో స్నానానికి దిగిన ఇద్దరు గల్లంతు

కె.గంగవరం, అక్టోబరు 13: శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. గోదావరిలో స్నానానికి దిగిన ఇద్దరు గల్లంతయ్యారు. స్థానికులు, పామర్రు ఎస్ఐ ఎస్‌కే జానీబాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం రావిచెరువుకు చెందిన మేడిశెట్టి వీరబ్రహ్మం, నరాల వేదమూర్తి గ్రామస్తులతో కలిసి ఆదివారం కోటిపల్లి గోదావరి వద్దకు అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకువచ్చారు. నిమజ్జనం పూర్తయిన తర్వాత గోదావరిలో స్నానానికి దిగారు. నీటిని అంచనా వేయలేకపోవడంతో వారు మునిగిపోయారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు జాడ తెలియలేదు. గల్లంతైన వారు కుటుంబాలను కాయకష్టం చేసుకుని పోషించుకుంటున్నారు. ఇద్దరూ వివాహితులు. వేదమూర్తికి ఆరు నెలల క్రితమే పెళ్లయ్యింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జానీబాషా చెప్పారు.

బాలికపై లైంగిక దాడి

ఆత్రేయపురం, అక్టోబరు 13: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నాలుగేళ్ల బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ నెల 11న మండలంలోని ఓ గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలికను రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన నల్లూరి శివ అనే యువకుడు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆ బాలిక అమ్మమ్మకు చెప్పింది. ఈ నెల 12వ తేదీన ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీనిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఆదివారం శివను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్టు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.





రాజరాజేశ్వరి అలంకారంలో వనదుర్గ అమ్మవారు, సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లకు శమీపూజ నిర్వహిస్తున్న దృశ్యం

సత్యదేవుని సన్నిధిలో వేడుకగా దసరా

అన్నవరం, అక్టోబరు 13: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో దసరా వేడుకలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రుల్లో చివరి రోజైన శనివారం కనకదుర్గ, వనదుర్గ అమ్మవార్లు రాజరాజేశ్వరీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. దర్బారు మండపంలో విశేష పూజలు, హోమ పూర్ణాహుతి గావించారు. రాత్రి ఏడు గంటలకు స్వామి, అమ్మవార్లను, వెండి గజవాహనంపై, సీతారాములను పల్లకిలో మేళతాళాలతో కొండ దిగువన హైస్కూలు వద్దకు తోడ్కొని వచ్చి అర్చకులు శమీ పూజ నిర్వహించారు. 'శమీ శమయతే పాపం శమీ శత్రువినాశనీ అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శిని' అను మంత్రం పఠించి శమీ వృక్షం చుట్టూ ముమ్మారు స్వామి, అమ్మవార్లను ప్రదక్షిణ గావించారు. అనంతరం కళాశాల మైదానం వద్దకు స్వామి, అమ్మవార్లను తీసుకెళ్లి విశేష అర్చనలు చేశారు. కళ్లు మిరుమిట్లు గొలిపే బాణసంచా కాల్పుల నడుమ సహాయ కమిషనర్ విశ్వనాథరాజు, సీహెచ్ రామ్మోహనరావు విల్లు ఎక్కుపెట్టి రావణ దహనం చేశారు. అన్నవరం, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి తిలకించారు.



విజేతలుగా నిలిచిన తూర్పు గోదావరి జిల్లా బాలురు, బాలిక జట్లకు ట్రోఫీలు అందజేస్తున్న అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్

'తూర్పు'దే పైచేయి

- ముగిసిన అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ టోర్నీ
- బాలురు, బాలికల విభాగాల్లో విజేత 'తూర్పు గోదావరి'
- రన్నరప్‌గా అనంతపురం బాలురు, కృష్ణా బాలికలు

రామచంద్రపురం (ద్రాక్షారామ), అక్టోబరు 13: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన జీఎంసీ బాలయోగి స్మారక ఏపీ సబ్ జూనియర్స్ 9వ అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ టోర్నీ శనివారం ముగిసింది. బాలురు, బాలికల విభాగాల్లో తూర్పు గోదావరి జట్లు విజేతలుగా నిలిచాయి. బాలురు విభాగంలో అనంతపురం జట్టు, బాలికల విభాగంలో కృష్ణా జట్టు రన్నరప్‌గా నిలిచాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు ట్రోఫీలు, క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించిందన్నారు. అమలాపురంలో తన తండ్రి, లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి నిర్మించిన స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామన్నారు. రామచంద్రపురంలో బాస్కెట్‌బాల్ కోర్టును సింథటిక్ కోర్టుగా అభివృద్ధి చేయడానికి తన వంతు సహకరిస్తానని ప్రకటించారు. బాస్కెట్‌బాల్ ఇండోర్ స్టేడియం నిర్మించబోతున్నామని ప్రకటించారు. రిఫరీ డేవిడ్ అంతర్జాతీయ స్థాయి రిఫరీగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఫైనల్ మ్యాచ్‌లను చూస్తే పాత జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయన్నారు.

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తూర్పు గోదావరి అభివృద్ధికి బాలయోగి చేసిన కృషి మరువలేనిదని, ఆయన బాటలోనే హరీష్ మాధుర్ పయనిస్తూ రామచంద్రపురంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. రామచంద్రపురంలో బాస్కెట్‌బాల్ క్రీడను నిరంతరం ప్రోత్సహిస్తున్న గన్నమని చక్రవర్తిని అభినందించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి మాట్లాడుతూ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ఎంపీగా గెలుపొంది నేడు ట్రోఫీ ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనందదాయకమన్నారు. రామచంద్రపురంలో కోర్టుల అభివృద్ధి పనులు పూర్తయితే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే జట్లకు రాష్ట్ర స్థాయి కోచింగ్ క్యాంపు ఇక్కడే నిర్వహిస్తామని ప్రకటించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ కోట సతీష్‌కుమార్ మాట్లాడారు. ఎంపీ హరీష్‌మాధుర్‌ను అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించారు. పీడీగా పనిచేస్తూ ఎంఈవో నియమితులైన అప్పాజీ, అంతర్జాతీయ రిఫరీగా ఎంపికైన డేవిడ్, క్లినిక్‌కి ఎంపికైన షాబుద్దీన్ బేగ్‌లను ఎంపీ హరీష్ సత్కరించారు. డాక్టర్ చెలికాని రామారావు, జిల్లా కార్యదర్శి మాణిక్యాలరావు, గొల్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- రూ.5 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం
- 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్, ఎస్ఐ నాగబాబు (పైన). స్వాధీనం చేసుకున్న బంగారు వస్తువులు, సెల్‌ఫోన్లు (కింద)

గండేపల్లి, అక్టోబరు 13: బంగారు ఆభరణాలు కనిపించకపోవడంపై నమోదైన కేసును జగ్గంపేట సీఐ వైర్కే శ్రీనివాస్ నేతృత్వంలో గండేపల్లి ఎస్ఐ యూవీ శివనాగబాబు 24 గంటల్లోనే ఛేదించారు. సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ జిల్లా గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ శివనాగబాబు శనివారం సాయంత్రం వెల్లడించారు. విశాఖపట్నానికి చెందిన మొల్లేటి సుగుణ ఈ నెల 7న తన ఇద్దరు పిల్లలతో కలిసి ఏలేశ్వరంలోని అక్క ఇంటికి వచ్చి అక్కడి నుంచి అమ్మమ్మ ఊరు గండేపల్లి మండలం మురారి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. ఈ సమయంలో ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె బ్యాగులో ఉన్న బంగారు వస్తువులను దొంగలించారు. ఆమె ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచి చూడగా బంగారు వస్తువులు కనిపించకపోవడంతో గండేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే అప్రమత్తమైన వారు సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా పెట్టి ఈ నెల 12న మురారి శివారున అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన రావుల దుర్గ, మేరకనపల్లి వెంకటేశ్వరరావు, విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన గంటా రేవతి, అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం గొట్లం గ్రామానికి చెందిన రావుల వసంత, తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన నాగులూరి శివపార్వతిని అరెస్టు చేశారు. వీరిపై పాత కేసులు ఉన్నట్టు గుర్తించారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ.5లక్షలు విలువైన 100 గ్రాముల బంగారు ఆభరణాలు, టాటా ఇండిగో సీఎస్ కారు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన జగ్గంపేట సీఐ వైఆర్కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యూవీ శివనాగబాబు, ఏఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది వీరబాబు, బాషా, సూరిబాబులను ఉన్నతాధికారులు అభినందించారు.



అనపర్తి మాజీ ఎమ్మెల్యే కారుకు ప్రమాదం

ద్రాక్షారామ, అక్టోబరు 13: అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆదివారం డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం అంబికపల్లి అగ్రహారం వద్ద ప్రమాదానికి గురైంది. రామచంద్రపురం వైపు నుంచి వస్తున్న కారు, ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొన్నాయి. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. ఆటో తిరగబడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలైనట్టు తెలిసింది. ఆటో డ్రైవరు కూడా గాయపడ్డాడు. క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే తన కారులో ఆసుపత్రికి తరలించి ఆయన మరో కారులో వెళ్లారు.

కారును ఢీకొన్న బైక్: ఇద్దరికి తీవ్ర గాయాలు

క్షతగాత్రుల బ్యాగ్‌లో 15 కిలోల గంజాయి గుర్తింపు

గోకవరం, అక్టోబరు 13: ఏజెన్సీ ప్రాంతమైన మారేడుమిల్లి నుంచి మోటారు సైకిలుపై ఇద్దరు వ్యక్తులు అతివేగంతో రాజమహేంద్రవరం వైపునకు వెళ్తుండగా గోకవరం గ్రామ శివారున ఎదురుగా వస్తున్న కారును ఢీకొని ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు సపర్యలు చేస్తుండగా వారి వద్ద బ్యాగ్‌లో ఉన్న గంజాయిని పోలీసులు గుర్తించారు. వారిని ఎన్టీఆర్ జిల్లా కంకిపాడు మండలం మాదాసువారిపాలేనికి చెందిన జ్యోతి ప్రకాష్, ప్రతాప్‌గా గుర్తించి సుమారు 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను ప్రథమ చికిత్స నిమిత్తం గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య సహాయం నిమిత్తం ఒకరిని కాకినాడ, మరొకరిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. నిందితులు కోలుకున్నాక వారి నుంచి పూర్తి సమాచారం సేకరించి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

కట్టమూరులో చైన్ స్నాచింగ్



బాధితురాలు భూలక్ష్మి

పెద్దాపురం, అక్టోబరు 13: పట్టపగలే మహిళ మెడలో బంగారు గొలుసును బైక్‌పై వచ్చి లాక్కుపోయారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరుకు చెందిన సిద్దన భూలక్ష్మి విజయదశమి రోజైన శనివారం ఉదయం కనకదుర్గ ఆలయానికి నడుచుకుంటూ బయల్దేరింది. ఇంతలో ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. స్థానికులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినా దొరకలేదు. బంగారు గొలుసు సుమారు మూడు కాసులు ఉంటుందని బాధిత మహిళ తెలిపింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు విచారణ చేపట్టారు.

మినీ బస్సును ఢీకొట్టిన ఐషర్ వ్యాన్

కొవ్వూరు గామన్ బ్రిడ్జి దాటాక ఘటన: మహిళ మృతి, ఏడుగురికి గాయాలు

కొవ్వూరు, అక్టోబరు 13: భవానీ భక్తులు వెళ్తున్న మినీ బస్సును ఐషర్ వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో మహిళ మృతి చెందగా ఏడుగురికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కలపాక గ్రామానికి చెందిన 27 మంది భవానీలు మినీ బస్సులో విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి బయల్దేరారు. శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో కొవ్వూరు గామన్ బ్రిడ్జి టోల్‌గేటు దాటిన తర్వాత దొమ్మేరు వైపు ఆగారు. ఆగి ఉన్న బస్సును రాజాం నుంచి పురికొస లోడుతో చిత్తూరు జిల్లా మదనపల్లి వెళుతున్న కర్ణాటకకు చెందిన ఐషర్ వ్యాన్ వెనుక నుంచి ఎడమ పక్కన ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక రెండు సీట్లు పూర్తిగా దెబ్బతినడంతో పోలవరపు అప్పలనరసమ్మ (55) మృతి చెందింది. ఇదే ప్రమాదంలో పోలవరపు త్రీష్మ, పి.నిహారిక, కురం భార్గవి, కె.నాగలక్ష్మి, ఇందల చిన్నమ్మ, ఈ.రామానాయుడు, వనం కిషోర్ గాయాలపాలయ్యారు. వీరిని రోడ్డు సేఫ్టీ సిబ్బంది కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో రోడ్డు ప్రమాదంలో 20 మందికి గాయాలు...

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామానికి చెందిన భవానీ భక్తులు రెండు టాటా ఏస్ వాహనాల్లో విజయవాడ వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మందికి గాయాలయ్యాయి. వీరి వాహనాల్లో ఒకటి మరమ్మతులకు గురికావడంతో ఒకదానికొకటి కట్టుకుని తిరిగి ఇంటికి బయల్దేరారు. కొవ్వూరు టోల్‌ప్లాజా సమీపంలోని బ్రిడ్జి దాటుతుండగా టాటా ఏస్ వాహనాన్ని లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో రెండు టాటా ఏస్ వాహనాలు బోల్తాపడ్డాయి. ఈ ప్రమాదంలో 20 మందికి స్వల్ప గాయాలయ్యాయి. రాత్రి గస్తీలో ఉన్న పట్టణ సీఐ పి.విశ్వం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరంలోని ఆసుపత్రులకు తరలించారు.



కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవానీ భక్తులు





శతకోటి కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

శ్రీపీఠంలో ముగిసిన మహాశక్తి యాగం

శతకోటి కుంకుమార్చనలో పాల్గొన్న వేలాది మంది మాతృమూర్తులు

సర్పవరం జంక్షన్, అక్టోబరు 13: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కాకినాడ శ్రీపీఠంలోని గోశాల ప్రాంగణంలో స్వామి పరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో 11 రోజులు జరిగిన మహాశక్తి యాగం ఘనంగా ముగిసింది. శతకోటి (100 కోట్ల) కుంకుమార్చన మహాక్రతువు శనివారం పూర్తయ్యింది. యాగశాలలో 9.27 లక్షల బగళాముఖి యాగం, 1325 రుద్ర, 330 చండీ, లక్ష విశేష దేవతా హోమాలు దిగ్విజయంగా పూర్తయ్యాయని స్వామీజీ చెప్పారు. 1.2 లక్షల గాయత్రీ మంత్ర అనుష్ఠానం జరిగింది. శనివారం ఐశ్వర్యాంబిక అమ్మవారు రజత కవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాశక్తి యాగంలో చివరి రోజైన ఆదివారం ఉదయం ఐశ్వర్యాంబిక అమ్మవారు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యాలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో మహాశక్తి యాగాన్ని వేలాది మంది మాతృమూర్తులతో దిగ్విజయంగా పూర్తి చేశామని, అంతా అమ్మ అనుగ్రహమేనన్నారు. వేలాది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన దాతలు, వలంటీర్లు, ఇతర సేవకులు, బందోబస్తు కల్పించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్, సారథ్యం వహించిన డీఎస్పీ రఘువీర్, సర్పవరం, కాకినాడ రూరల్ సర్కిల్, ట్రాఫిక్, టౌన్ సీఐలు బి.పెద్దిరాజు, డీఎస్ చైతన్యకృష్ణ, డి.రామారావు, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వామీజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



గోపిమూర్తి పరిచయ సభలో ఐక్యత చాటుతున్న నాయకులు

పీడీఎఫ్ ఎమ్మెల్సీలది ప్రజా పక్షం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ సభలో వక్తలు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 13: పీడీఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా శాసనమండలిలో ప్రజా సమస్యలపై గళం విప్పారని, ప్రజాపక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికలో పీడీఎఫ్ ఎమ్మెల్సీగా అభ్యర్థిగా పోటీ చేయనున్న బొర్రా గోపిమూర్తి పరిచయ సభ తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగింది. గోపిమూర్తి అభ్యర్థిత్వాన్ని పీడీఎఫ్ ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా నాయకులు సంఘీభావం ప్రకటించారు. గోపిమూర్తి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు, ప్రజల సమస్యలను శాసనమండలిలో ప్రశ్నిస్తానన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు గాంధీ, ప్రభాకర్ మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సభలో తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, జ్యోతిబసు, పెంకే వెంకటేశ్వరరావు, తోటకూర చక్రవర్తి, నగేష్, అన్నారాం, విల్సన్, మహేష్‌రావు, సీనియర్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికి రూ.10లక్షలు విలువైన బంగారు, వెండి ఆభరణాలు సమర్పణ



కోరుకొండ, అక్టోబరు 13: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ వక్షస్థలంలో ఉన్న లక్ష్మీదేవికి బంగారు కిరీటాన్ని కోరుకొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన బొల్లెంపల్లి ఆదినారాయణమూర్తి, బొల్లెంపల్లి మాధవరావు కుటుంబ సభ్యులు బహూకరించారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం కిరీటాన్ని అమ్మవారికి అలంకరించారు. ఆలయంలో లక్ష్మీదేవికి సుమారు రూ.4లక్షలతో వెండి కిరీటం, కవచం, చీరలను కోరుకొండకు చెందిన కప్పల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు బహూకరించారు. గోదాదేవికి వెండి మకరతోరణాన్ని, అభిషేక సమయంలో వినియోగించేందుకు వెండి చక్రాన్ని భక్తులు అందజేశారు. నూతన బంగారు, వెండి వస్తువులకు సంప్రోక్షణ నిర్వహించి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి అలంకరించారు. వీటి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని ధర్మకర్త రంగరాజ భట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

సామర్లకోట, అక్టోబరు 13: కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ దుర్మరణం చెందింది. తాళ్లరేవు మండలం జార్జిపేటకు చెందిన దొంతిన ఆదిలక్ష్మి (60 తన భర్తతో కలిసి మోటారు సైకిలుపై పెద్దాపురం వెళ్తోంది. వీకే రాయపురం సమీపించే సరికి రోడ్డుపై ఉన్న గొయ్యిని తప్పించే ప్రయత్నంలో బైక్ గోతిలో పడి అదుపు తప్పింది. వెనుక కూర్చున ఆదిలక్ష్మి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలంలో మృతురాలి భర్త రోదించిన తీరు పలువురిని కలచివేసింది. సామర్లకోట పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సామర్లకోట పోలీసులు చెప్పారు.

ప్రమాదవశాత్తు పెయింటర్ మృతి



మృతుడు నాని (పాత చిత్రం)

సామర్లకోట, అక్టోబరు 13: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పవరలో ఒక భవనానికి పెయింటింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ భవనంపైనుంచి కిందికి పడి ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సహచర కూలీలు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స మధ్యలోనే ఒక వ్యక్తి మృతి చెందాడు. అతడిని పిఠాపురం రథాలపేటకు చెందిన కొమ్ము నాని(25)గా పోలీసులు గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని వైద్యవర్గాల ద్వారా తెలిసింది. కాగా మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ అతడి కుటుంబ సభ్యులు ప్రమాదం జరిగిన భవనం ముందు ఆందోళనకు దిగారు. భవన యజమానితో కుటుంబీకులతో పాటు పోలీసులు చర్చలు ప్రారంభించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సామర్లకోట పోలీసులు చెప్పారు.

ఏజెన్సీ సమాచారం

అంగన్వాడీ భవనాలు పూర్తిచేయాలి

కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

రెండు వారాల్లో పనులు పూర్తి చేస్తాం : జేఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



తుప్పలతో ఉన్న కన్నయమ్మపేట అంగన్వాడీ భవనం(ఫైల్)

రాజవొమ్మంగి, అక్టోబరు 13: 'సొంత భవనాలున్నా అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో గత వారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. నిర్మాణంలో ఉండిపోయిన అంగన్వాడీ భవనాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా నిర్మాణంలో ఉండిపోవడానికి కారణాలపై అధికారులను ప్రశ్నించారు. వాటిని త్వరగా పూర్తి చేసి వినియోగం లోకి తేవాలని సూచించారు. రాజవొమ్మంగిలోని కన్నయమ్మపేట అంగన్వాడి కేంద్రం భవనం నిర్మాణం దాదాపు పూర్తయి నిరుపయోగంగా ఉండిపోయిన విషయమై కలెక్టర్ మాట్లాడుతూ మిగిలి ఉన్న పనులను మండల పరిషత్ నిధులతో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనిపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం జేఈ రవితేజ మాట్లాడుతూ... కన్నయమ్మపేట భవనం పనులను ఇప్పటికే ప్రారంభించామని, 15 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. కాగా మండల పరిషత్ నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు తెలిపారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం

మోతుగూడెం, అక్టోబరు 13: దేవీ శరన్నవరాత్రులు వైభవంగా ముగిశాయి. స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో నెలకొల్పిన కనకదుర్గమ్మను గ్రామ పురవీధుల్లో మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగించి సీలేరు నదిలో నిమజ్జనం చేశారు. ఆలయ ప్రధానార్చకుడు పవన్ ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ నరసింహమూర్తి, జాజుల రత్నాకర్‌మూర్తి, కొట్టు శ్రీను, భవానీ భక్తులు, గణేష్ కమిటీ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని గన్నవరం, తోటపల్లి, సీతాపురం, చోడవరం, గుండాల కాలనీ, నందిగామ గ్రామాల్లో రెండు రోజులుగా అమ్మవారి ఊరేగింపులు జరిగాయి. పలుచోట్ల అన్నదానం చేశారు. నిర్వాహకులు వల్లభనేని చందు, కడియాల వెంకట్, మండలపు సత్యనారాయణ, కరి చిన్నశ్రీను తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిలో ముగింపు పూజల్లో నిర్వాహకులు

గండిపోశమ్మను దర్శించుకున్న భక్తులు

దేవీపట్నం, అక్టోబరు 13: గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో శనివారం విజయదశమి సందర్భంగా భక్తులు మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలు నిర్వహించారు.

గంజాయితో జీవితాలను నాశనం చేసుకోవద్దు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రాజవొమ్మంగి, అక్టోబరు 13: గంజాయి సాగు, రవాణా చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ సన్యాసినాయుడు సూచించారు. ఆదివారం మండలంలోని అమీనాబాద్ కాలనీలో పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ... పొలాల్లో కరెంట్ తీగలు అమర్చడం చట్టపరంగా నేరమని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ క్రైమ్ నేరలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ చిన్నబాబు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలి



హాస్టల్ వర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు వెంకట్

చింతూరు, అక్టోబరు 13: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం చింతూరులో నిర్వహించిన హాస్టల్ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఔట్ సోర్సింగ్ వర్కర్లకు రెగ్యులర్ వర్కర్లతో సమానంగా వేతనాలు చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సెలవులు కూడా ఇవ్వాలన్నారు. పని ఒత్తిడితో కార్మికులు మృతి చెందుతున్నారని, అటువంటి సందర్భాల్లో కారుణ్య నియామకాలు చేపట్టి ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సోడె దుర్గారావు, కొమరం వీరయ్య, చంద్రమ్మ, తిరుపతమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలకు అధికారులు రక్షణ కల్పించాలి



ఇళ్లకు ఆధారాలు చూపుతున్న ఆదివాసీలు

ఎటపాక, అక్టోబరు 13: నిరుపేద ఆదివాసీలు 2006లో నిర్మించుకున్న గుడిసెలకు భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి రక్షణ కల్పించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకుడు సాయన్న కోరారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల గుడిసెలకు దేవస్థానం అధికారులు కట్టుకున్న సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవస్థానం భూములను నిరుపేద ఆదివాసీలకు పంచాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో కూలిపోతున్న ఆదివాసీ ఇళ్లను నిర్మించుకోవడానికి అధికారులు అడ్డురావద్దని కోరారు. మంచినీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. శివ, పార్వతి, నాగమణి, రాజు, అంజలి పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై దాడి

ఎటపాక, అక్టోబరు 13: మండలంలోని కృష్ణవరం గ్రామ శివారు వాగు ప్రాంతంలో దసరా పండగ సందర్భంగా కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో సీఐ కన్నపరాజు, ఎస్ఐ పార్థసారథి తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఐదుగురు పందెంరాయుళ్లను అరెస్టు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,200 నగదుతో పాటు రెండు పందెం పుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు.

బ్రహ్మజోస్యుల జయంతి

రాజమంహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 13: గోదావరి పరివాహక ప్రాంతంలో స్వాతంత్ర్య సమరోద్యమాన్ని చైతన్యపరచింది బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం అని ఆంధ్ర కేసరి యువజన సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. బ్రహ్మజోస్యుల 133వ జయంతి ఆదివారం సుబ్రమణ్యం మైదానంలో జరిగింది. దేశిరెడ్డి బలరామ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం బలపడడానికి సీతానగరం గౌతమి సత్యాగ్రహ ఆశ్రమం ఒక కారణమని, దానిని బ్రహ్మజోస్యుల స్థాపించి వందేళ్లు పూర్తయ్యిందన్నారు. ఆ ఆశ్రమం నుంచి ఎందరో దేశభక్తులు తయారయ్యారన్నారు.

విజయమీయవే..విజయదుర్గ!

- ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు..నిమజ్జనం
- అమ్మవార్లను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

రాజానగరం, అక్టోబరు 13: శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో డప్పు వాయిద్యాలు, కోలాటం, డీజే సౌండ్స్, బాణసంచా కాల్పుల నడుమ ఊరేగించి సమీపంలోని గోదావరి తీరం, కాలువల్లో నిమజ్జనం చేశారు. రాజానగరం రావులచెరువు గట్టున శ్రీకోదండరామాలయం, శివాలయం, సాయిబాబా ఆలయాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయంలోని అమ్మవారి ఆలయంలో తెలంగాణా తరహాలో రావణ సంహారం, బతుకమ్మ సంబరాలను మిరుమిట్లు గొలిపే బాణసంచా కాల్పులతో జరిపారు. దశమి పూజలతో పాటు శమీపూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సూర్యారావుపేటలోని అమ్మవారిని గ్రామంలో ఊరేగించి, అనంతరం నిమజ్జనోత్సవం నిర్వహించారు. అలాగే చక్రద్వారబంధంలో నూతనంగా నెలకొల్పిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు లక్కీడ్రా తీసి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి దాతలు సమకూర్చిన వెండి పూజా సామగ్రిని బహుమతులుగా అందజేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి, గంగిశెట్టి చంటిబాబు, మండవిల్లి వెంకటేశ్వరరావుతో పాటు పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గ్రామంలోని శెట్టిబలిజపేట దేవిచౌక్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. అనంతరం దేవిచౌక్‌లో కొలువుదీరిన దుర్గాదేవిని, తోకాడ ఆశ్రమంలో దుర్గాదేవిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది.

బిక్కవోలు: శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా బలభద్రపురంలోని షిర్డీసాయి మందిరంలో నిర్వహించిన చండీహోమ పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. మందిర కమిటీ అధ్యక్షుడు సబ్బెళ్ల పురుషోత్తమరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కొమరిపాలెంలో పడాల వెంకటరామారెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన భవాని పీఠంలో అమ్మవార్ని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొంకుదురు గోపాలనాయుడు వీధిలోని విజయదుర్గమ్మకు గ్రామానికి చెందిన కేవీ కృష్ణారెడ్డి రూ.60 వేలు విలువ చేసే బంగారు అభయ హస్తాన్ని బహూకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు చిన్నం శ్రీనివాసరెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. బిక్కవోలు గోలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి గ్రామోత్సవం అనంతరం శమీ పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తమ కోర్కెలు రాసిన చీటీలను శమీ వృక్షానికి కట్టారు. స్థానిక జువ్వలదొడ్డిలో శ్రీరాజరాజేశ్వరి పీఠంలో ఆదివారం ఉమామహేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించామని పీఠాధిపతి దేవరభోట్ల ప్రభాకరశర్మ తెలిపారు. ఈనెల 16న శాంతి కల్యాణం జరుపుతామన్నారు.



బిక్కవోలులో వధూవరుల అలంకరణలో ఉమామహేశ్వరస్వామి, రాజరాజేశ్వరి

రాజమహేంద్రవరం కల్చరల్: స్థానిక 29వ డివిజన్ కొత్తపేటలో బోను ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 2వేల మంది మహిళలకు పసుపు, కుంకుమ, గాజులను పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ నవరాత్రుల సందర్భంగా పడిపూజ,వెంకటేశ్వరస్వామిపూజ,కోలాటం,భజన,దీపారాధన,కుంకుమ పూజలు నిర్వహించినట్లు ఈశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట పెద్దవీధి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి: పొలమూరు దేవీ సెంటర్‌లో అమ్మవారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని దర్శించుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో 101మంది చిన్నారులతో కన్య పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అలాగే పలు చోట్ల దేవతామూర్తుల అవతారాలతో దేవీ చరిత్రను ప్రదర్శించారు. వివిధ చోట్ల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.



చక్రద్వారబంధంలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

రంగంపేట: కొత్త కోటపాడు గ్రామంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. వడిశలేరులో దుర్గాదేవి ఆలయంలో శ్రీవిజయదుర్గమ్మ శంఖచక్రాలతో రాజరాజేశ్వరి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి గ్రామస్థులు సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. జమ్మిచెట్టు వద్ద మహిళలు పూజలు, భజనలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయాల కమిటీ సభ్యులు, సత్యసాయి బాలవికాస్ గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోరుకొండ: కోరుకొండలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవుని కోనేరు వద్ద జమ్మి చెట్టు వద్ద సెమీ ఉత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయ ముఖ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీదేవికి సహస్ర కుంకుమార్చన జరిపారు. అనంతరం నరసింహస్వామిని పల్లకిలో గిరిప్రదక్షిణగా జమ్మి చెట్టు వద్దకు తోడ్కొళ్లి అపరాజిత దేవికి సెమీపూజ నిర్వహించారు. అనంతరం ధర్మకర్త రంగరాజ భట్టర్ విలంభులు తీసుకుని జమ్మి చెట్టు మొదట మూడు బాణాలు సంధించారు. అనంతరం చెట్టు చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేశారు. తదుపరి స్వామికి సేవాకాలం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా విజయమే కూటమి ప్రభుత్వం : దుర్గేష్

కడియం, అక్టోబరు 13: ఐదేళ్లుగా ప్రజలను హింసించిన జగన్ దుష్టపాలనను అంతమొందించి, ప్రజలు అందించిన విజయమే కూటమి ప్రభుత్వమని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మాధవరాయుడుపాలెంలో సర్పంచ్ అన్నందేవుల చంటి, విజయ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ భువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి చంటి దంపతులు స్వీయనిధులతో బంగారు హారాన్ని తయారు చేయించి అలంకరించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిపారు.



కడియం: మాధవరాయుడు పాలెంలో పూజల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్

పటికబెల్లంతో ఎమ్మెల్యేకు తులాభారం



రంగంపేట:పీవీ పాలెంలో పటికబెల్లంతో ఎమ్మెల్యేను తులాభారం వేస్తున్న దృశ్యం

రంగంపేట, అక్టోబరు 13: ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించినందుకు మండలంలోని పాత వీరంపాలెం గ్రామస్థులు ఆదివారం శ్రీదేవి అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యులు పటికబెల్లంతో తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నారు. అలాగే స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు మత్స దుర్గారావు, ఎలుగుబంటి సత్తిబాబు కుటుంబ సభ్యులు పండ్లు, నాణేలతోను, మాచవరపు నారాయణరావు సత్యవతి దంపతులు బూరెలు, నాణేలతోను తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నారు. అలాగే టీడీపీ కార్యకర్త సంగుల దుర్గాప్రసాద్ 108, ఎమ్మెల్యే దంపతులు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఇథనాల్ పరిశ్రమతో ఆరోగ్యానికి ముప్పు'

గోకవరం, అక్టోబరు 13: మండలంలోని గుమ్మళ్ళదొడ్డిలో ఏర్పాటు చేసిన అస్సాగో ఇథనాల్ పరిశ్రమ వల్ల భవిష్యత్తులో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లనుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ అన్నారు. కాలుష్య కారక పరిశ్రమైన ఇథనాల్ పరిశ్రమతో ఇబ్బందులు పడుతున్నామంటూ కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న మండలంలోని గుమ్మళ్ళదొడ్డి, అచ్యుతాపురం, బావాజీపేట, వెదురుపాక గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించి ఆందోళనకారులకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శివగణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో పరిశ్రమ నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించుకోవాలన్నారు. పరిశ్రమ నిర్వాహకులు ఇచ్చిన సమయం మేరకు వేచి చూసి, అప్పటికీ దుర్వాసన నిలుపుదల కాకపోతే సంబంధిత సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ తరువాత ఆందోళనను ఉధృతం చేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలు చేపడుతున్న ఉద్యమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారం కూడా పూర్తిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గుర్రాల రత్నాజీరావు, మాసారపు అప్పారావు, కొండా శ్రీను, బొల్లం బాపిరాజు, నల్లల వెంకన్నబాబు, అబిరెడ్డి రామభద్రం, అబిరెడ్డి నరేంద్ర, అధికార కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

బంగారు సూత్రాల అందజేత

గోకవరం, అక్టోబరు 13: గోకవరంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి ఓ భక్తుడు బంగారు సూత్రాలు అందజేశారు. గ్రామానికి చెందిన తుమ్మల రామకృష్ణ(చిన్నబ్బు) దంపతులు సుమారు రూ.60,000 విలువజేసే 8గ్రాముల బంగారు సూత్రాలను ఆదివారం ఆలయ అర్చకులకు అందజేశారు. ప్రత్యేక పూజలు అనంతరం మంగళసూత్రాలను అమ్మవారికి అలంకరించారు.

వైసీపీ పాలనలో కక్షలతో కాలయాపన

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, అక్టోబరు 13: గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కక్షలు, కార్పణ్యాలతో కాలయాపన చేసిందని, అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పెదపర్తిలో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు సత్తి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గత ఐదేళ్లలో పెదపర్తి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కార్యక్రమంలో తమలంపూడి సుధాకరరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, శ్రీలక్ష్మి, గొల్లు హేమతులసి, తేనెల శ్రీనివాస్, కర్రి బులిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనుల పరిశీలన



రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 13: రాజమహేంద్రవరం 23వ డివిజన్‌లో చందా సత్రం సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, అభివృద్ధి పనులు శాశ్వతంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే నగరంలో జరుగుతున్న సీసీ డ్రైన్లు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలు స్థానికులకు ఇబ్బంది లేకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో యిన్నమూరి దీపు, పెంటపాటి సుభాష్, శెట్టి జగదీష్, వెంకన్న, జయరాం పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన బాణసంచా సీజ్

ధవళేశ్వరం, అక్టోబరు 13: ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజవోలు గ్రామ శివారులో పాడుబడిన పెంకుటింటిలో అక్రమంగా బాణసంచా నిల్వ చేసినట్టు అందిన సమాచారంతో సౌత్‌జోన్ డీఎస్పీ భవ్య కిషోర్, ధవళేశ్వరం సీఐ టి.గణేష్, ఎస్ఐ హరిబాబు, సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడి చేశారు. పాత బొమ్మూరుకు చెందిన గుత్తుల శ్రీనివాస్ ఎటువంటి అనుమతుల్లేకుండా రాజవోలులో బాణసంచా నిల్వ చేసినట్టు గుర్తించారు. రూ.85వేలు విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మహిళ మృతి

కడియం, అక్టోబరు 13: గుర్తుతెలియని మహిళ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. సుమారు 45 ఏళ్ల వయసున్న మహిళ గత నెల 29న వేమగిరి పాయిజన్ దాబా ఎదురుగా రాజమహేంద్రవరం నుంచి రావులపాలెం వెళుతున్న వాహనం ఢీకొనడంతో గాయాలపాలైంది. దీంతో ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈనెల 11న మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతదేహం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉందని, ఆమె ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాలని చెప్పారు.

గైట్‌లో ముగిసిన ఎన్‌సీసీ శిబిరం

రాజానగరం, అక్టోబరు 13: జాతీయ సమైక్యతను పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఎన్‌సీసీ కాకినాడ గ్రూప్ కమాండర్ ఆర్ఎం అగర్వాల్ అన్నారు. గైట్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాన్ ఇండియా శిక్షణా కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నదన్నారు. దీనిలో మొత్తం 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశంలోని 17 ఎన్‌సీసీ డైరెక్టరేట్ నుంచి ప్రత్యేకంగా ఎంపిక చేసిన 300 మంది సీనియర్ క్యాడెట్లు 12 రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో విజేతలుగా నిలిచిన క్యాడెట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కమాండింగ్ అధికారి మేజర్ కె.మహమ్మద్ ఆసిఫ్, ఏఎన్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

గోకవరం, అక్టోబరు 13: మానవ హక్కుల నేత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. మండలంలోని రంపయర్రంపాలెంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా, మవోయిస్టు యాక్టివిస్టుగా ముద్రవేసుకొని పదేళ్ల జైలుశిక్షలతో సాయిబాబా అనారోగ్యం పాలై మృతి చెందడం బాధాకరమన్నారు. 90శాతం దివ్యాంగత్వంతో అమలాపురం నుంచి హైదరాబాద్‌కు, అక్కడ నుంచి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాలతో ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో కుంచే అంజిబాబు, గోలి ముసలయ్య, కొత్తల అప్పారావు, అల్లాడ అబ్బులు, వడ్లపాటి చంద్రమ్మ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే దేశంలో న్యాయమైన, నూతన సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ప్రొఫెసర్ సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటని, ఆయనకు జోహర్లు అర్పిస్తున్నామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకుడు ఆకుల వెంకటరమణ అన్నారు. ఈ మేరకు రాజమహేంద్రవరంలో ఓ ప్రకటన విడుదల చేశారు.


రచయితల సమావేశం

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 13: సమాజంలో లోపాలను సరిదిద్దగలిగేది కవిత్వమేనని ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎబీల్ రాజబాబు అన్నారు. కళాగౌతమి సంస్థ, కందుకూరి నాటక సమాజంలో నిర్వహించిన రచయితల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కవిత్వం ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసి, సామాజిక మార్పుకు దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీవీబీ సంజీవరావు, యార్లగడ్డ మోహనరావు, ముంగండి సూర్యనారాయణ, మల్లెమాల గోపాలరావు, వీవీ సుబ్రమణ్యం, ఎ.కోదండరావు, పి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

పాలిటికల్ మాఫియా, మతోన్మాదాన్ని ప్రతిఘటించాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 13: విద్యార్థులు ప్రశ్నించేతత్వంతో లౌకిక, ప్రజాస్వామిక, విద్యార్థి హక్కుల కోసం దృఢంగా నిలబడాల్సిన అవసరం ఉందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పీడీఎస్‌యూ ఆవిర్భవించి ఆదివారం నాటికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో ప్రమాదకరంగా మారుతున్న పొలిటికల్ మాఫియా, ఫాసిజం రూపంలో ముంచుకొస్తున్న మతోన్మాదాన్ని ప్రతిఘటించాల్సి ఉందని తెలిపారు. నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక పోరుతో మొదలుకుని రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలపై ఆందోళనలు, క్యాపిటేషన్ ఫీజులు, విద్యుత్ చార్జీలు, ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వంటి అంశాలతోపాటు ప్రైవేట్ వర్సిటీల బిల్లుకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ వీరోచిత పోరాటాలు చేసిందని తెలిపారు. ఈ క్రమంలో గత ఉద్యమాల స్ఫూర్తితో ముందుకెళుతూ భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసుకోవాల్సిన అవసరం ఉందని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 14 అక్టోబరు 2024 | 5



నేడు 125 మద్యం షాపులకు లాటరీ

ఐదేళ్లుగా వెయిటింగ్.. ఎప్పుడెప్పుడు మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతిస్తుందా.. దరఖాస్తులు చేద్దామా అని.. ప్రభుత్వం మారడంతో ఆ ఎదురుచూపులు ఫలించాయి. 125 షాపులకు ఏకంగా 4384 దరఖాస్తులు అందాయి.. ఫీజు రూపేణా రూ.87.68 కోట్లు అందింది. కొన్ని గంటల్లోనే ప్రైవేటు మద్యం షాపులు తెరుచుకోనున్నాయి.. ఈ కొన్ని గంటల్లోనే ఎవరు అదృష్టవంతులనేది తేలిపోనుంది. ఎందుకంటే సోమవారం ఉదయం 8గంటల నుంచి డ్రా తీయనున్నారు. దీంతో లక్.. కిక్ ఎవరిదో తేలిపోతుంది.. 16వ తేదీ నుంచి షాపులు తెరుచుకోనున్నాయి.

- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- ఫస్ట్ రాజమండ్రి.. లాస్ట్ నిడదవోలు
- 125 షాపులకు 4384 దరఖాస్తులు
- ఆఫ్‌లైన్‌లో 2970, ఆన్‌లైన్‌లో 1414
- గోపాలపురంలో ఓ షాపునకు 68
- అనపర్తిలో ఓ దుకాణానికి 13
- దరఖాస్తుల్లో వెనుకబడిన అనపర్తి
- అంతా సిండికేటు మాయాజాలం
- నేడు షాపుల కేటాయింపు
- 16 నుంచి ప్రైవేటు షాపులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కొత్త మద్యం షాపుల కిక్కు ఎవరికి దక్కుతుందోగానీ పోటీ మాత్రం ఫుల్‌గా ఉంది. జిల్లాలో 125 మద్యం షాపులను నోటిఫై చేయగా 4,384 దరఖాస్తులు అందాయి. అంటే ఒక్కో షాపునకు సరాసరిన గరిష్ఠంగా 35 దరఖాస్తులు అందాయి. రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఒక్కో షాపును లాటరీ ద్వారా కేటాయిస్తారు. శనివారం దసరా, ఆదివారం సెలవు రోజైనా ఈ రెండు రోజులు కూడా జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి లావణ్య నేతృత్వంలో జిల్లాలోని ఎక్సయిజ్ సిబ్బంది లాటరీకి అవసరమైన కసరత్తు పూర్తిచేశారు. అత్యంత పారదర్శకంగా విమర్శలకు తావు లేకుండా పకడ్బందీగా లాటరీ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. జాయింట్ కలెక్టర్, ఎక్సైజ్ అధికారుల స్వీయ పర్యవేక్షణలో లాటరీ జరగనుంది. ప్రవేశ అనుమతి ఉన్న వారినే లోపలికి అనుమతించనున్నారు. ఎస్పీ నరసింహ కిషోర్ బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. 14న షాపుల కేటాయింపు తర్వాత 15న స్టాకు తరలింపు తదుపరి ప్రక్రియ పూర్తి చేసి 16 నుంచి ప్రైవేటు విధానంలో కొత్త మద్యం షాపులు అందుబాటులోకి రానున్నాయి.

ఆఫ్‌లైన్‌లోనే ఎక్కువ

ప్రభుత్వం పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేసే విధానంలో భాగంగా ఆన్‌లైన్, హైబ్రిడ్, ఆన్‌లైన్ విధానాల్లో మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించింది. అయితే ఆఫ్‌లైన్‌లోనే ఎక్కువ దరఖాస్తులు అందాయి. ఆఫ్‌లైన్‌లో 2970 దరఖాస్తులు అందగా..ఆన్‌లైన్‌లో 1414 దరఖాస్తులు అప్‌లోడ్ చేశారు.కొన్ని చోట్ల అప్పుడే సిండికేటు మాయ మొదలైనట్టు తెలుస్తోంది. ఎక్సయిజ్ కార్యాలయాలకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన వాళ్లను ఆయా కార్యాలయాల వద్ద తిష్ఠ వేసిన సిండికేటుదారులు బెదిరించిన సంఘటనలు ఉన్నాయి.ఈ కారణంతోనే పలు నియోజకవర్గాల్లో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లో ఓ ఎనిమిది మంది కలిసి 'వాసి' పరీక్షించుకుంటున్నారు. సిండికేటు వల్ల ఇటు దరఖాస్తుల సంఖ్య తగ్గ డమే కాకుండా షాపులు దక్కించుకున్న వాళ్లలో కొత్త వారు తక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.


లాటరీ సాగేదిలా : మద్యం లాటరీ జరిగే విధానం పరిశీలిస్తున్న ఎక్సయిజ్ సూపరింటెండెంట్ లావణ్య

నాకే దక్కాలి దేవుడా!

జిల్లాలోని పలువురు దరఖాస్తుదారులు తమకు లాటరీలో షాపులు దక్కాలని కోరుతూ ఆదివారం తమ ఇష్టదైవాలకు కుటుంబ సపరివార సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలు, మసీదులు, ఆలయాల వద్ద ఈ ట్రెండ్ నడిచింది. దరఖాస్తు, డీడీ జిరాక్సు కాపీలను దేవుడి విగ్రహం, చిత్రపటం వద్ద ఉంచి ప్రార్థించారు. కోరుకొండ నరసింహస్వామి దేవాలయంలో ఈ పూజల కోసం సామాన్య భక్తులను సుమారు గంటపాటు దర్శనానికి అనుమతించక పోవ డంపై భక్తుల నుంచి ఆగ్రహం వ్యక్తమైం ది.ఇక్కడ మధ్యాహ్నం 12 గంటల వరకే దర్శనం ఉంటుంది. దీంతో భక్తులు ఆందోళన చెందారు.దీంతో అసలు విషయం బయటకు వచ్చింది.

గోపాలపురంలో పోటీ ఫుల్..

అత్యధికంగా గోపాలపురం మండలంలోని 54వ షాపునకు 68 మంది, దేవరపల్లి మండలంలోని 45వ షాపునకు 66 మంది పోటీదారులు ఉన్నారు. అత్యల్పంగా అనపర్తి మండలంలోని 34వ షాపునకు 13, 33కి 15 దరఖాస్తులు మాత్రమే అందాయి. రాజమహేంద్రవరంలోని 28 దుకాణాల్లో 51వ నెంబరు మినహా ఏ షాపు కూడా 30 అంకెకు చేరువకాలేదు. రూరల్‌లోనూ అదే ట్రెండ్ కనిపించింది. రాజమహేంద్ర వరంలో 2వ నెంబరు షాపునకు 19 మంది దరఖాస్తు దారులు మాత్రమే ఉన్నారు. జిల్లా కేంద్రంలో దరఖాస్తుల సంఖ్యను చూస్తే సిండికేట్ కావడంతోనే ఇలా జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు, అనపర్తి మండలాల్లో కనీసం 20 చొప్పున కూడా దరఖాస్తులు అందలేదు. అనపర్తిలో మద్యం వ్యాపారులు సిండికేట్ అయినట్టు తెలుస్తోంది.రంగంపేట ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని దుకాణాలకు తక్కువ దరఖాస్తులు వచ్చాయి. అనపర్తిలో ఒక దుకాణానికి 13, మరొక దుకాణానికి 15, మరో దుకాణానికి 16, మరోదానికి 17 కొన్నింటికి 18 దరఖాస్తులు వచ్చాయి. గోపాలపురం నియోజకవర్గంలోనే పోటీ అధికంగా ఉంది. కొవ్వూరు, నిడదవోలులో కూడా కొన్ని దుకాణాలకు పోటీ కనిపించింది.

మొదటి డ్రా రాజమండ్రి అర్బన్ నుంచే..

ఆనం కళాకేంద్రంలో సోమవారం ఉదయం 8గంటలకు మొదటి డ్రా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తీస్తారని జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ లావణ్య తెలిపారు.ఒక్కో దుకాణానికి వచ్చిన దరఖాస్తుల సంఖ్యకు సరిపడా ప్లాస్టిక్ క్వాయిన్స్‌ను ఒక డబ్బాలో వేసి డ్రా తీస్తారు. ముందుగా రాజమండ్రి నార్త్ స్టేషన్ దరఖాస్తుదారులను డ్రా హాల్‌లోకి ఆహ్వానిస్తారు.చివరగా నిడదవోలు డ్రా చేసే అవకాశం ఉంది. గెజిట్‌లో ఉన్న దుకాణాల నెంబర్ల ప్రకారమే డ్రా తీయనున్నారు. ఒక్కో డ్రా తీయడానికి ఐదు నుంచి పది నిమిషాలు పట్టవచ్చు. మధ్యాహ్నంలోపు మొత్తం షాపు డ్రా ముగించే ఆలోచన ఉంది. డ్రా అయిన వెంటను విజేతలకు షాపులు కేటాయిస్తారు. 16వ తేదీ నుంచి మద్యం అమ్మకాలు మొదలవుతాయి. జిల్లాలో కొవ్వూరు, నిడదవోలు నగరపాలికల్లోని నెం.119 నుంచి 125 షాపులకు మొదటి ఏడాది రూ.55 లక్షలు,రెండో ఏడాది రూ.60.50 లక్షలుగా లైసెన్సు రుసుం నిర్ణయించగా.. మిగతా వాటికి మొదటి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ.71.50 లక్షలు లైసెన్సు ఫీజుగా నిర్ణయించారు.

మద్యం.. కూటమి

మద్యం వ్యాపారులు ఆవురావురుమంటున్నారు. వారికి కూటమి శ్రేణులు జతయ్యాయి. దీంతో కొన్ని చోట్ల ప్రభుత్వ ఆదాయానికి కొంత గండికొట్టగలిగారు. దరఖాస్తుకు రూ.2 లక్షల వంతున చెల్లించిన సొమ్ము ప్రభుత్వ ఖజానాకే చేరుతుంది. మళ్లీ వెను తిరిగి రాదు. జిల్లాలో 125 షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 4,384 వచ్చాయి. ఒక్కో దుకాణానికి రూ.2 లక్షల వంతున మొత్తం రూ.87.68 కోట్ల ఆదాయం వచ్చింది. ఇంకా లిక్కర్ దుకాణాలు తెరవకుండానే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చిపడింది. ఒక్కో దుకాణా నికి రూ.2 లక్షలు చెల్లించినా డ్రాలో ఎవరికి లక్కీఛాన్స్ లభిస్తే వారికే దుకాణం వస్తుంది. గత వైసీపీలో లిక్కర్ షాపులను సొంత బ్రాండ్లతో ప్రభుత్వమే నిర్వహించింది.దీంతో లిక్కర్ వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు వలస పోయారు.ఏడాది కిందట బార్లను మాత్రమే వ్యాపా రులకు ఇచ్చారు. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం లిక్కర్ వ్యాపారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధా నం అమల్లోకి తేవడంతో వారిలో మళ్లీ హుషార్ కని పించింది. ఈసారి కూటమి నేతలు, వారి అనుచరులు సారాజులు కావడానికి తెగ ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వం జిల్లాల దుకాణాలకు వచ్చే దరఖా స్తులకు టార్గెట్ పెట్టడంతో కొంతవరకూ నేతల ప్రయ త్నాలు ఫలించలేదు.ఈ నేపథ్యంలో టార్గెట్‌ను మించి దరఖాస్తులు వచ్చాయి. కానీ ఇక్కడ ఎక్కువ మంది దరఖాస్తుదారులు సిండికేట్ కావడం గమనార్హం. నలు గురైదుగురు కలిసి 20 దరఖాస్తులు సమర్పించడం కొసమెరుపు. కొన్ని మండలాల్లో నేతలు తమ అనుచరులను రెండు మూడు గ్రూపులుగా విభజించి ఆయా ప్రాంతాలలోనే దుకాణాలకే దరఖాస్తు చేయించారు.చాలా చోట్ల ఎవరు డ్రాలో గెలిచినా దుకాణంలో వాటా ఇచ్చేటట్టు, లేకపోతే, కొంత డబ్బు ముట్టచెప్పేటట్టు ముచ్చట జరిగింది.ఈసారి పలువురు మహిళలు దరఖాస్తు చేయడం గమనార్హం. పాత మద్యం వ్యాపారులు కూటమి నేతలతో జత కలిపి మందడుగు వేశారు.ఇంకా డ్రా జరగకుండానే దుకాణాలు వెతికేసి, సిద్ధం చేసుకుంటున్నారు.గతంలో నడిపిన షాపులను కూడా చాలా వరకూ మాట్లాడేసుకున్నారు.

జిల్లా వ్యాప్తంగా 125 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా ఒక్కో షాపునకు పదుల సంఖ్యలో అందాయి.. మొత్తంగా 4384 దరఖాస్తులు అందాయి. అవి మండలాల వారీ ఇలా ఉన్నాయి..

దరఖాస్తులు చేశారిలా..

షాపు	దరఖాస్తులు
రాజమండ్రి అర్బన్(నార్త్)	
1	23
2	19
3	20
4	21
5	25
6	22
7	29
8	27
9	28
10	21
11	25
12	20
13	21
14	21
15	23
16	20
17	20
18	24
19	25
20	21
రాజమండ్రి అర్బన్(సౌత్)	
21	22
22	22
23	26
24	24
25	21
26	24
27	30
28	24
అనపర్తి మండలం	
29	18
30	18
31	19
32	16
33	15
34	13
బిక్కవోలు	
35	18
36	18
37	16
38	17
39	17
చాగల్లు	
40	45
41	53
42	49
43	45
దేవరపల్లి	
44	57
45	66
46	57
47	56
48	57
గోకవరం	
49	28
50	29
51	31
52	27
53	27
గోపాలపురం	
54	68
55	59
56	62
కడియం	
57	35
58	35
59	37
60	34
61	38
62	36
కోరుకొండ మండలం	
63	40
64	37
65	37
66	38
కొవ్వూరు రూరల్	
67	41
68	41
69	40
70	43
71	41
నల్లజర్ల	
72	52
73	48
74	48
75	50
76	50
77	51
నిడదవోలు రూరల్	
78	41
79	45
80	44
81	43
82	40
పెరవలి	
83	48
84	54
85	47
86	53
87	50
రాజమండ్రి రూరల్	
88	32
89	28
90	25
91	30
92	26
93	36
94	28
95	35
96	31
97	26
98	32
రాజానగరం	
99	28
100	25
101	29
102	27
103	29
104	28
105	28
రంగంపేట	
106	26
107	27
సీతానగరం	
108	54
109	52
తాళ్లపూడి	
110	43
111	45
112	45
113	50
ఉండ్రాజవరం	
114	40
115	40
116	47
117	41
118	39
కొవ్వూరు మునిసిపాలిటీ	
119	46
120	44
121	44
నిడదవోలు మునిసిపాలిటీ	
122	53
123	47
124	48
125	43



అస్తమించిన.. ఉద్యమ దీప్తి

హక్కుల పోరాట నేత సాయిబాబా కన్నుమూత

- అమలాపురంలోనే జననం.. ఇక్కడే విద్యాభ్యాసం
- అనంతరం హైదరాబాద్‌కు పయనం
- అమలాపురానికి చెందిన వసంతతో ప్రేమ వివాహం
- జిల్లాలో పౌరహక్కుల సంఘాలు, వామపక్ష నేతల నివాళి

అమలాపురం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, ఉద్యమాలతో ప్రభుత్వాలపై గళం విప్పే చైతన్యమూర్తి విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ గోకరకొండ సాయిబాబా. ఆయన శనివారం రాత్రి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందారన్న వార్త కోనసీమ వాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది.అమలాపురంలో పుట్టిన సాయిబాబా గురిం చి తెలిసిన వారెవరైనా ఆయన ఉద్యమమార్గాన్ని కొనియాడుతున్నారు. ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడే మహోన్నత వ్యక్తిగా ఆయనను కీర్తిస్తున్నారు..ఉన్నత విద్యాభ్యాసం వరకు అమలాపురంలోనే చేసిన ఆయ న ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లి సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ పూర్తిచేసి పౌర హక్కుల పోరాటాల్లో కీలకంగా మారారు. అటువంటి సాయిబాబా ఇక లేరన్న వార్తను కోనసీమ ప్రజలు జీర్ణించుకోలేపోతున్నారు.ఆయన పుట్టి పెరిగిన ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇప్పటికీ ఆయన నివాసం ఉండే వీధి,వారి అత్తవారిల్లు శిథిలస్థితికి చేరినప్పటికీ వాటిని చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు. సాయిబాబా మృతి పట్ల ప్రజా సంఘాలు కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపాలు తెలిపారు.


సాయిబాబా చదివిన హైస్కూల్

అమలాపురంలోనే జననం..

ప్రముఖ రచయిత, విద్యావేత్త, మానవహక్కుల ఉద్యమనేత, ఢిల్లీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గోకరకొండ సాయిబాబా(57) శనివారం రాత్రి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందారు. అమలాపురం పట్టణంలో గాంధీనగర్‌లో ఓ పేదరైతు కుటుంబంలో 1967లో సాయిబాబా జన్మించారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఆయన అమలాపురంలోని సెయింట్‌జాన్ హైస్కూల్‌లో టెన్త్ వరకు, ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తిచేశారు. ఐదేళ్ల వయసులోనే ఆయన వీల్‌చైర్‌కు పరిమితమయ్యారు. అమలాపురంలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే ఆయన వామపక్ష రాజకీయాల వైపు ఆకర్షితులయ్యారు. తర్వాత ఆలిండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం (ఏఐఆర్‌పీఎఫ్)లో చేరారు. గాంధీనగర్‌లో నివాసం ఉండే సాయిబాబా అమలాపురం పట్టణంలోని మైపాల వీధికి చెందిన అరిగెల వసంతను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె మంజీల ఉన్నారు. కాలేజీ చదువుల సమయంలోనే కుటుంబమంతా హైదరాబాద్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. వారి సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు సైతం హైదరాబాద్‌లోనే స్థిరపడడంతో గోకరకొండ సాయిబాబాకు సంబంధించిన సమాచారం ఇక్కడ పెద్దగా తెలియరాలేదు. వారికి సంబంధించిన దూరపు బంధువులు గోకరకొండ వంశీ అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామంలో ఉన్నారు. సాయిబాబా మరణవార్త తెలుసుకున్న తర్వాత వారితో పాటు కొందరు ముఖ్యులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అయితే సాయిబాబా వ్యక్తిత్వం, వారి కుటుంబం నేపథ్యం గురించి అమలాపురం పట్టణంలో ప్రజలంతా మంచిగానే చెబుతున్నారు. ఆయన మృతి పట్ల అమలాపురం పట్టణంలో పలు ప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాలు, వామపక్ష నేతలు ఘన నివాళులర్పించారు.

నేటి నుంచి 253 పంచాయతీల్లో పల్లె పండుగ

- జిల్లాలో 938 పనులకు రూ.83.15 కోట్లు
- సింగవరంలో ప్రారంభించనున్న మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 13 : జిల్లావ్యాప్తంగా 253 గ్రామ పంచాయతీల్లో సోమవారం నుంచి పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 253 గ్రామాల్లో 83 కోట్ల 15 లక్షల 19 వేల రూపాయల ఉపాధి హామీ నిధులు, 15 వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నిడదవోలు మండలం సింగవరం గ్రామంలో మంత్రి దుర్గేష్ రూ.30.98 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.



- అసంపూర్తిగా మెడికల్ కాలేజీ పనులు
- హాస్టళ్ల నిర్మాణాలు నత్తనడక
- ఫస్టియర్ మెడికోల్లో ఆందోళన
- వసతి లేక అయోమయం

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 13 : రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుకునేందుకు చేరిన ఫస్టియర్ మెడికోలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. హాస్టల్స్ పక్కా భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తికాకపోవడం ఒక సమస్య అయితే.. ఇప్పటికే ఫస్టియర్ పూర్తిచేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన వారికి సరైన హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు రెండేళ్లు కావొస్తున్నా మెడికల్ కాలేజీ కాంట్రాక్టు సంస్థ బాలురు, బాలికలకు చెందిన హాస్టళ్ల పక్కా భవన నిర్మాణ పనులు నేటికీ పూర్తి చేయలేదు. దీంతో క్లాసులకు వెళ్లాలా వద్దా అని ఫస్టియర్ మెడికోలు డైలమాలో ఉన్నారు. హాస్టల్ భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగడమే దీనికి ప్రధాన కారణం. మెడిసిన్ సీట్లకు ఇటీవలే కౌన్సిలింగ్ ద్వారా ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తి చేశారు. కేవలం నలుగురైదుగురు మినహా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీలో ఫస్టియర్ విద్యార్థులంతా అడ్మిషన్లు తీసుకున్నారు. వీరికి త్వరలోనే క్లాసులు ఆరంభమవుతాయి.దసరా సెలవులు పూర్తవడంతో రెండు, మూడు రోజుల్లో హాస్టళ్లు అందుబాటులోకి రాకపోతే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.

సెకండియర్‌లోకి మెడికోలు..

గతేడాది మెడిసిన్‌లో చేరిన 150 మంది ఫస్టియర్ విద్యార్థులకు బోధనాసుపత్రి ఆవరణలో (జీజీహెచ్) తాత్కాలికంగా హాస్టల్ సౌకర్యం కల్పించారు. కొత్తగా మెడికల్ కాలేజీ మంజూరు కావడంతో అప్పట్లో ఫస్టియర్ మెడికోలు బాలురకు రెండు, బాలికలకు రెండు హాస్టల్స్ పెట్టి ఏదో ఉన్నంతలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అయితే ఏడాది గడిచినా బాలురు, బాలికల హాస్టల్స్‌కు పక్కా భవనాలు నేటికీ పూర్తికాలేదు. ఇటీవలే ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తి కావడంతో కొత్తగా మరో 150 మంది మెడికోలు కాలేజీకి రానున్నారు. ఇప్పటికే అరకొర వసతి సౌకర్యాలతో ఫస్టియర్ పూర్తి చేసిన మెడికోలు సెకండియర్‌లోకి వెళుతున్నారు. వీరితో పాటు కొత్తగా జాయిన్ అయిన మెడికోలకు హాస్టల్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. అంటే మొత్తంగా 300 మంది విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. హాస్టల్స్ నిర్మాణ పనులు ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఇది మెడికల్ కాలేజీ అధికారులకు తలనొప్పిగా మారింది.

రెండు రోజుల్లో అందుబాటులోకి తెస్తాం..

మెడికల్ కాలేజీ హాస్టల్స్ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తికావొస్తున్నాయి. ప్రస్తుతం ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థను కోరాం. మెడికోలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చర్యలు తీసుకుంటాం. **- డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్**

ఎప్పటికి పూర్తయ్యేను..

రాజమహేంద్రవరంలో సుమారు రూ.490 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. రెండేళ్ల కిందటే కాలేజీ నిర్మాణ పనులు మొదలయ్యాయి. గత ప్రభుత్వంలో కాలేజీ భవనాలతో పాటు హాస్టల్స్‌కు సంబంధించిన పక్కా భవనాల నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో అప్పట్లో తాత్కాలికంగా ప్రీ ఇంజనీరింగ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మించి అక్కడే ఫస్టియర్ తరగతులు నిర్వహించారు. ఇలా మొదటి ఏడాది అడ్మిషన్లు, తరగతులు గడిచిపోయాయి. తాజాగా సెకండియర్ అడ్మిషన్లు పూర్తయ్యాయి. దసరా సెలవులు ముగియడంతో నేడో రేపో వీరంతా క్లాసులకు హాజరయ్యే అవకాశం ఉంది. వీరంతా ఎక్కడ ఉంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. హాస్టల్ భవనాల నిర్మాణ పనులు ఇదిగో అదిగో అన్న చందంగా ఉన్నాయి. కాంట్రాక్టు నిర్మాణ సంస్థ హడావిడి చేస్తున్నదే తప్ప నిర్మాణ పనులు వేగంగా చేపట్టడంలేదనే విమర్శలున్నాయి.

నర్సరీలను సందర్శించిన కలెక్టర్ దంపతులు



కడియం, అక్టోబరు 13 : రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ ఎస్.ఢిల్లీరావు, కలెక్టర్ పి.ప్రశాంతి దంపతులు ఆదివారం కడియపులంక పల్ల వెంకన్న, సత్యదేవానర్సరీలను సందర్శించారు. కమిషనర్ ఢిల్లీరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలక భూమిక పోషిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో నర్సరీరైతులు పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల వినయ్, పుల్లా వీర వెంకట్రావు, పుల్లా పెదసత్యనారాయణ, పుల్లా చినసత్యనారాయణ, పుల్లా వీరబాబు, బొరుసు సుబ్రహ్మణ్యం, ఉద్యాన శాఖ డీడీ దుర్గేష్, వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు.


రాజానగరంలో బతుకమ్మ ఉత్సవం

గోదావరి వాసులకు ప్రాంతీయ భేదాలు ఉండవు.. ఆచారం బాగుంటే.. ఆచరిస్తారు.. తామేంటో చెప్పకనే చెబుతారు.. ఈ చిత్రంలోనే చూడండి.. రాజానగరంలో శనివారం రాత్రి బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు.. తెలంగాణలో ఎలా ఆచరిస్తారో అలాగే చేసి చూపించారు. - రాజానగరం

పోలీస్ బాస్ ఆయుధ పూజ

రాజమహేంద్రవరం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి సందర్భంగా శనివారం ఎస్పీ నరసింహ కిషోర్ ఆయుధ పూజ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో రిజర్వు పోలీసు భవనంలోని ఆయుధాగారంలో దుర్గాదేవి చిత్రపటం వద్ద పోలీసులు వినియోగించే ఆయుధాలను ఉంచి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లాలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు, ఏఆర్ డీఎస్పీ రవి కుమార్, ఎస్‌బీ సీఐ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయే.. అబ్బాయైతే!



నల్లజర్ల, అక్టోబరు 13 : అమ్మాయే అబ్బాయైతే.. విచిత్రంగా ఉంటుంది కదూ.. నల్లజర్ల మండలం పోతవరం గన్నమనేని కుటుంబీకుల పెళ్లి వేడుకలో ఇదే జరుగుతుంది.. వధువు వరుడి వేషధారణ.. వరుడు వధువు వేషధారణ ధరించి గ్రామ దేవత గంగమ్మ తల్లి గుడికి వెళ్లడం తరతరాలుగా ఆనవాయితీ. గ్రామానికి చెందిన గన్నమనేని శ్రీనివాస్ కుమార్తె జ్యోతిర్నవ్య బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. ఆమెకు వైరాకు చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయించారు. శనివారం పోతవరంలో వధువు నవ్య వరుడి వేషధారణలో గుడికి వెళ్లి గంగలమ్మ తల్లిని దర్శించుకుంది.

నేటి నుంచి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

నల్లజర్ల, అక్టోబరు 13: మహిళలకు సోమవారం నుంచి పాత పెట్రోల్ బంకు సమీపంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నట్టు పార్డ్ ఇండియా సంస్థ జాతీయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు తెలిపారు. కుట్టుమిషన్ నేర్చుకునే మహిళలు జీవీవీ ప్రసాద్ 9491766916 ఫోన్‌లో సంప్రదించి పేరు నమోదు చేయించుకోవాలన్నారు. నేటి ఉదయం ఎమ్మెల్యే మద్దిపాటి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు.

బ్రహ్మాజోస్యుల జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 13: గోదావరి పరివాహక ప్రాంతంలో స్వాతంత్ర్య సమరోద్యమాన్ని చైతన్యపరచింది బ్రహ్మాజోస్యుల సుబ్రహ్మణ్యం అని ఆంధ్ర కేసరి యువజన సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. బ్రహ్మాజోస్యుల 133వ జయంతి ఆదివారం సుబ్రమణ్యం మైదానంలో జరిగింది. దేశిరెడ్డి బలరామ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం బలపడడానికి సీతానగరం గౌతమి సత్యాగ్రహ ఆశ్రమం ఒక కారణమని, దానిని బ్రహ్మాజోస్యుల స్థాపించి వందేళ్ల పూర్తయ్యిందన్నారు. ఆ ఆశ్రమం నుంచి ఎందరో దేశభక్తులు తయారయ్యారన్నారు.



కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవానీ భక్తులు

రోడ్డు ప్రమాదంలో భవానీ భక్తురాలి మృతి

కొవ్వూరు, అక్టోబరు 13: భవానీ భక్తులు వెళుతున్న మినీ బస్సును ఐషర్ వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో మహిళ మృతి చెందగా, ఏడుగురికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కలపాక గ్రామానికి చెందిన 27 మంది భవానీలు మినీబస్సులో విజయవాడ అమ్మవారి దర్శనానికి బయలుదేరారు. శనివారం తెల్లవారుజామున కొవ్వూరు గామన్ బ్రిడ్జి టోల్‌గేటు దాటిన తరువాత దొమ్మేరు వైపు ఆగారు. వీరి బస్సును రాజాం నుంచి పురుకోస లోడ్‌తో చిత్తూరు జిల్లా మదనపల్లికి వెళుతున్న ఐషర్‌వ్యాన్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక రెండు సీట్లు దెబ్బతినడంతో పోలవరపు అప్పలనరసమ్మ(55) మృతి చెందింది. ఇదే ప్రమాదంలో పోలవరపు త్రీష్మ, పి.నిహారిక, కురం భార్గవి, కె.నాగలక్ష్మి, ఇందల చిన్నమ్మ, ఈ.రామానాయుడు, వనం కిషోర్‌లకు గాయాలడంతో రోడ్డు సేఫ్టీ సిబ్బంది కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో 20 మందికి గాయాలు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామానికి చెందిన భవానీ భక్తులు రెండు టాటా ఏస్ వాహనాల్లో విజయవాడ వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మందికి గాయాలయ్యాయి. వీరి వాహనాల్లో ఒకటి మరమ్మతులకు గురి కావడంతో ఒకదానికొకటి కట్టుకుని ఇంటికి బయలుదేరారు. కొవ్వూరు టోల్‌ప్లాజా సమీపంలోని వంతెన దాటుతుండగా వీరి వాహనాన్ని లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో రెండు టాటా ఏస్ వాహనాలు బోల్తాపడ్డాయి. ఈ ప్రమాదంలో 20 మందికి గాయాలయ్యాయి. గస్తీలో ఉన్న పట్టణ సీఐ పి.విశ్వం క్షతగాత్రులను రాజమహేంద్రవరం ఆసుపత్రులకు తరలించారు.

జైన్ సంఘం చైత్రమాస దీక్షలు



జైన్ సంఘం చైత్రమాస దీక్షల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కందుల

నిడదవోలు, అక్టోబరు 13: జైన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైత్రమాస దీక్షల్లో ఆదివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైనుల మత గురువుల ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పార్టీ అధ్యక్షుడు రంగా రమేష్, జైన్‌ల మత గురువులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నల్లజర్ల, అక్టోబరు 13: నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన నింప్రకొలను మంగతాయారు కేన్సర్‌తో బాధపడుతోంది. దీంతో ఆమె వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నిధికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సిఫార్సు చేశారు. ఆదివారం అక్కడి నుంచి చెక్కు రావడంతో ఆదివారం ఆమె భర్త కనకారావుకు నల్లజర్ల టీడీపీ కార్యాలయంలో అందించారు. ఆయన వెంట పసుమర్తి రతీష్, వల్లిరెడ్డి సతీష్ ఉన్నారు.

అనపర్తి మాజీ ఎమ్మెల్యే కారుకు ప్రమాదం



ద్రాక్షారామ, అక్టోబరు 13: అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆదివారం డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం అంబికపల్లి అగ్రహారం వద్ద ప్రమాదానికి గురైంది. రామచంద్రపురం వైపు నుంచి వస్తున్న కారు, ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొన్నాయి. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. ఆటో తిరగబడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలైనట్టు తెలిసింది. ఆటో డ్రైవరు కూడా గాయపడ్డాడు. క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే తన కారులో ఆసుపత్రికి తరలించి ఆయన మరో కారులో వెళ్లారు.

యాంకర్‌పై వైసీపీ నాయకుడి దాడి

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 13: ఈవెంట్ నిర్వాహకురాలు, యాంకర్ కాజ కావ్యపై రాజమహేంద్రవరంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ నేత ఎన్‌వీ శ్రీనివాస్ దాడి చేశారు. రాజమహేంద్రవరం ఏవీఏ రోడ్డులోని తోటరాములు నగర్‌లో అపార్టుమెంట్ ప్రాంగణంలో ఆదివారం ఈ సంఘటన జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. కుంచర్లపల్లికి చెందిన (ప్రస్తుతం హైదరాబాద్‌లో వుంటున్న) కావ్య వద్ద 2021లో రాజమహేంద్రవరానికి చెందిన వైసీపీ నాయకుడు ఎన్‌వీ శ్రీనివాస్ తనయుడు అభిలాష్ రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నారు. వాటిని తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు. కావ్య ఆదివారం ఉమ్మడి తూర్పుగోదావరి పరిధిలోని తాటిపాకలో ఒక ఈవెంట్‌కు తన తండ్రి నాగరాజుతో హాజరైంది. దానిని ముగించుకుని తిరిగి రాజమహేంద్రవరం వచ్చి ఫ్లైట్‌లో హైదరాబాద్ వెళ్లేందుకు పయనమై తన బాకీని వసూలు చేసుకుని వెళ్దామని శ్రీనివాస్ వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాలని అడగడంతో గొడవ మొదలై అది ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కావ్య తండ్రిపై శ్రీనివాస్ దాడి చేశారు. అడ్డువచ్చిన కావ్యకు గాయాలయ్యాయి. బాధితురాలు రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

పట్టపగలే.. చైన్ స్నాచింగ్



బాధితురాలు భూలక్ష్మి

పెద్దాపురం, అక్టోబరు 13: పట్టపగలే మహిళ మెడలో బంగారు గొలుసును బైక్‌పై వచ్చి లాక్కుపోయారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరుకు చెందిన సిద్దన భూలక్ష్మి విజయదశమి రోజైన శనివారం ఉదయం కనకదుర్గ ఆలయానికి నడుచుకుంటూ బయ ల్దేరింది. ఇంతలో ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. స్థానికులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినా దొరకలేదు. బంగారు గొలుసు సుమారు మూడు కాసులు ఉంటుందని బాధిత మహిళ తెలిపింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు విచారణ చేపట్టారు.



ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ అమ్మవారు



కొవ్వూరులో గండిపోచమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



తాళ్లపూడిలో దుర్గామాత విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



వెలగదుర్రు గ్రామంలో గరుడ వాహనంపై అమ్మవారి ఊరేగింపు



చాగల్లు మండలం ఊనగట్లలో అమ్మవారి ఊరేగింపులో ఆకట్టుకున్న వేషధారణలు

ముగిసిన శరన్నవరాత్రులు

తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు, అలంకరణలతో ఎంతో వైభవంగా నిర్వహించిన దసరా వేడుకలు శనివారంతో ఘనంగా ముగిసాయి. శనివారం రాత్రి పలుచోట్ల భక్తులు, ప్రజలు శమీ వృక్షానికి ప్రదక్షిణలు చేయడంతో పాటు పూజలు చేశారు.

కొవ్వూరు, అక్టోబరు 13: శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రితో ఘనంగా ముగిసాయి. కొవ్వూరులోని బసివిరెడ్డిపేట జై గోవింద ధర్మప్రచార ఆచార్య సిద్ధాంత పీఠంలోనున్న శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు గొడవర్తి వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ దేవగుప్తాపు లక్ష్మణరావు పూజలు చేశారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలోని శ్రీబాలాత్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో అర్చకుడు మానేపల్లి సుందర్, సంస్కృత పాఠశాల శివాలయంలో అర్చకుడు మానేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి శమీ పూజలు చేశారు.

గండి పోచమ్మకు ఎమ్మెల్యే ముప్పిడి పూజలు

కుమారదేవం గ్రామంలోనున్న మాతృశ్రీ గండిపోచమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు శనివారం పూజలు చేశారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

కోట సత్తెమ్మ ఆలయంలో...

నిడదవోలు: తిమ్మరాజుపాలెం గ్రామంలోనున్న కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవీ నవరాత్రులు ఘనంగా ముగిసాయి. శనివారం విజయదశమి సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. సాయంకాలం ఆలయంలో ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు అప్పారావుశర్మ శమీపూజ చేశారు. ఆదివారం దేవస్థానంలో కోట సత్తెమ్మ అమ్మవారి మాల ధారణ చేసిన భక్తులు అమ్మవారికి ఇరుముడులు సమర్పించి దీక్ష విరమించారు. ఆదివారం ఒక్కరోజే అమ్మవారికి మొత్తం రూ.1,29,073 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.హరిసూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

అమ్మవారికి వెండి పాదుకలు అందజేత: కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం డాక్టర్ చిట్యాల లక్ష్మీ నరసింహారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చిట్యాల అమర సాయితేజ వెండి పాదుకలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ చిట్యాల రత్నమాలిక, డాక్టర్ హేమ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాల ఊరేగింపు

తాళ్లపూడి: దసరా నవరాత్రులు ముగింపు సందర్భంగా పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. తాళ్లపూడిలో మైగాపులవారి వీధిలో దుర్గాదేవికి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

చాగల్లు: చాగల్లులోని కనకదుర్గమ్మ, ఊనగట్ల కనకదుర్గమ్మవారి నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా అమ్మవారిని ఊరేగించారు. యువకులు బాణసంచా కాలుస్తూ, విచిత్ర వేషధారణలు, దేవతామూర్తుల వేషాలతో అమ్మవారిని ఊరేగించారు. శనివారం విజయదశమి సందర్భంగా ఊనగట్ల కనకదుర్గమ్మను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ సహా కూటమి నాయకులు పాల్గొన్నారు. డైయిలీ మార్కెట్‌లోని గ్రామదేవత పాటెమ్మవారి కొత్త ఆలయంలో దసరా వేడుకలు ముగింపు సందర్భంగా అన్నసమారాధన చేశారు.

పెరవలి: విజయదశమి ముగింపు సందర్భంగా పలు ఆలయాల వద్ద జమ్మిచెట్టుకి పూజలు చేశారు. ఎమ్మెల్సీ వంక రవీంద్ర ఆధ్వర్యంలో రవళి స్పిన్నింగ్ మిల్లులో పూజలు చేశారు. కార్యక్రమంలో తణుకు మునిసిపల్ మాజీ చైర్మన్ వంక రాజకుమారి, రవళి, వికాష్, వీరాస్వామి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా పాలంగి గ్రామంలో కనకదుర్గ అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. చివటం గ్రామంలో వెంకన్న ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారిని ఊరేగించారు. వెలగదుర్రు గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా గరుడవాహనంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారిని ఊరేగించారు. ఆదివారం దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్నసమారాధనలు చేశారు.



ఖండవల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్

సహకార సంఘాలతో బహుళ ప్రయోజనాలు

పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో మంత్రి దుర్గేష్

పెరవలి, అక్టోబరు 13: సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఖండవల్లి, పిట్టల వేమవరం సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు పెట్రోల్ బంక్‌లను ఆదివారం మంత్రి ప్రారంభించారు. రైతుల ప్రయోజనాల కోసం ఏర్పడిన సహకార సంఘాలు రైతులకు అప్పులిచ్చి ఆదుకోవడంతో పాటు వారికి అవసరమైన ఎరువులను సక్రమంగా అందించాలన్నారు. విత్తనాలు, వ్యవసాయ పనులు కూడా అందేలా సహకార సంఘాలు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ, పిప్పర రవి, అతికాల శ్రీను, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

కొరవడిన సమన్వయ లోపం: ఆదివారం జరిగిన పెట్రోల్ బంక్‌ల ప్రారంభోత్సవానికి ఎలాంటి సమాచారం లేదని పలువురు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సమన్వయ లోపం కనిపిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో ఏ విధంగా స్పంది స్తారో వేచి చూడాలి.



చాగల్లు ఊనగట్ల హైస్కూల్ 1990-94 బ్యాచ్ విద్యార్థులు



నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో కలిసిన 2006-07 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

కలిసిన పూర్వ విద్యార్థులు

చాగల్లు, అక్టోబరు 13: ఊనగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1990-94 మధ్య విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు (6 నుంచి 10వ తరగతి) ఆదివారం అదే పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. అప్పట్లో విద్యనభ్యసించిన సుమారు 50 మంది వరకు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆటపాటలు, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఆచార్యులు, అప్పారావు, సూర్యకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన గన్నమని నాగ రామకృష్ణ, ఉప్పులూరి శ్రీనివాసు, కొండేపాటి మునేశ్వర రావు, నందిగం పద్మావతిలతో పాటు అప్పటి మిత్రులంతా తమ మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు.

18 ఏళ్లకు కలిసిన...

నిడదవోలు: దసరా సెలవులను పురస్కరించుకుని 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సందడి చేశారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన గురువులను వారు సత్కరించారు. అప్పటి తీపి జ్ఞాపకాలు, పలు అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్న్న ప్రియాంక, మండల విద్యాశాఖాధికారి పి.గురుమూర్తి, పూర్వపు విద్యార్థులు, పాల్గొన్నారు.



యువకుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

యువకుడి సాహసానికి ఎమ్మెల్యే సన్మానం


పెరవలి, అక్టోబరు 13: మండలంలోని నల్లాకులవారిపాలేనికి చెందిన యువకుడి సాహసాన్ని పలువురు అభినందిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు మండలం వెంకట్రాయపురానికి చెందిన బాసం రాంబాబు, ఆయన కుమార్తె శనివారం కారులో వెళుతుండగా ఆంధ్రా సుగర్స్ ఫ్యాక్టరీ సమీపంలో ప్రమాదానికి గురై కాలువలోకి దూసుకెళ్లింది. కారులోని వారు ఆర్తనాదాలు చేస్తున్నా అక్కడ గుమిగూడిన వారు ఏమి చేయలేక చేతులెత్తేశారు. ఇంతలో పెరవలి మండలం నల్లాకులవారిపాలేనికి చెందిన సాయిబాబా కాలువలోకి దూకి వారిద్దరినీ రక్షించడంతో ప్రాణాలు దక్కాయి.ఈ ఘటన తెలుసుకున్న తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆ యువకుడి సాహసాన్ని మెచ్చుకుని ఆదివారం కార్యాలయంలో సన్మానించారు.



బాలదుర్గమ్మ అమ్మవారికి చెవిదుద్దులు అందిస్తున్న ఎంపీపీ దుర్గారావు దంపతులు

బాలదుర్గమ్మకు చెవిదుద్దులు అందజేత

దేవర పల్లి, అక్టోబరు 13: దేవరపల్లి బాలదుర్గమ్మ అమ్మవారికి మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు, వెంకటలక్ష్మి దంపతులు బంగారపు చెవిదుద్దులు బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పైడికొండల సత్యనారాయణ, కామిశెట్టి దుర్గారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



గోపిమూర్తి పరిచయ సభలో ఐక్యత చాటుతున్న నాయకులు

పీడీఎఫ్ ఎమ్మెల్సీలది ప్రజాపక్షం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ సభలో వక్తలు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 13: పీడీఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా శాసనమండలిలో ప్రజా సమస్యలపై గళం విప్పారని, ప్రజాపక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికలో పీడీఎఫ్ ఎమ్మెల్సీగా అభ్యర్థిగా పోటీ చేయనున్న బొర్రా గోపిమూర్తి పరిచయ సభ తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగింది. గోపిమూర్తి అభ్యర్థిత్వాన్ని పీడీఎఫ్ ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా నాయకులు సంఘీభావం ప్రకటించారు. గోపిమూర్తి, కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు గాంధీ, ప్రభాకర్ మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సభలో తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, జ్యోతిబసు, పెంకే వెంకటేశ్వరరావు, తోటకూర చక్రవర్తి, నగేష్, అన్నారాం, విల్సన్, మహేష్‌రావు, సీనియర్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికి రూ.10 లక్షలు విలువైన బంగారు, వెండి ఆభరణాలు సమర్పణ



కోరుకొండ, అక్టోబరు 13: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ వక్ష స్థలంలో ఉన్న లక్ష్మీదేవికి బంగారు కిరీటాన్ని కోరుకొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన బొల్లెంపల్లి ఆదినారాయణమూర్తి, బొల్లెంపల్లి మాధవరావు కుటుంబ సభ్యులు బహూకరించారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం కిరీటాన్ని అమ్మవారికి అలంకరించారు. ఆలయంలో లక్ష్మీదేవికి సుమారు రూ.4లక్షలతో వెండి కిరీటం, కవచం, చీరలను కోరుకొండకు చెందిన కప్పల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు బహూకరించారు. గోదాదేవికి వెండి మకరతోరణాన్ని, అభిషేక సమయంలో వినియోగించేందుకు వెండి చక్రాన్ని భక్తులు అందజేశారు. నూతన బంగారు, వెండి వస్తువులకు సంప్రోక్షణ నిర్వహించి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి అలంకరించారు. వీటి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని ధర్మకర్త రంగరాజ భట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు చెప్పారు.

నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి

ఆత్రేయపురం, అక్టోబరు 13: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నాలుగేళ్ల బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ నెల 11న మండలంలోని ఓ గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలికను రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన నల్లారి శివ మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆ బాలిక అమ్మమ్మకు చెప్పింది. ఈ నెల 12వ తేదీన ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీనిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఆదివారం శివను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్టు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

మద్యానికి డబ్బులివ్వలేదని..

ఎలుకల మందు తాగేశాడు!

కొవ్వూరు, అక్టోబరు 13: మద్యానికి డబ్బులు ఇవ్వలేదన్న క్షణికావేశంలో ఎలుకల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పట్టణ ఏఎస్ఐ జీజీ ప్రకాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొవ్వూరులోని అచ్చాయమ్మకాలనీకి చెందిన ఉప్పాడ సత్తిబాబు(35) మద్యం తాగేందుకు భార్య గీతను డబ్బులు అడిగాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపం చెందిన సత్తిబాబు మూడు రోజుల క్రితం ఎలుకల మందు తాగాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించగా చికిత్స పొందుతూ 12న రాత్రి మృతి చెందాడన్నారు. మృతుని భార్య గీత ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ప్రకాష్ తెలిపారు.

ఐదుగురు జూదరులపై

కేసు నమోదు

కొవ్వూరు, అక్టోబరు 13: పేకాట శిబిరంపై దాడి చేసి అయిదుగురిని అరెస్టు చేసినట్టు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామ శివారులో ఆదివారం కోతా బందీ పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీఐ విశ్వం సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో అయిదుగురిని అదుపులోకి తీసుకుని, రూ.18,000 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అడవిలో పేకాట..దాడి

నల్లజర్ల, అక్టోబరు 13: మండలంలోని అటవీ ప్రాంతంలో రెండుచోట్ల పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్ట్ చేసి లక్షా 18,750 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు నల్లజర్ల సీఐ శ్రీనివాస్ తెలిపారు. చీపురుగూడెం, కవులూరు, నల్లజర్ల గ్రామాలకు సంబంధించిన అటవి ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు ఎస్పీకి సమాచారం అందింది. దీంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకుని నల్లజర్ల పోలీసులకు అప్పగించారు.



పోలీసులు సీజ్ చేసిన మట్టిలారీ

ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న

లారీ స్వాధీనం

తాళ్లపూడి, అక్టోబరు 13: ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో ఆదివారం లారీని అదుపులోకి తీసుకున్నామన్నారు. తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ భారతి మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ స్క్రీన్1	: దేవర
వై.స్క్రీన్2	: సత్యం, సుందరం
దేవిశ్రీ(గాయత్రి	: డబుల్ ఇస్మార్ట్
అనన్య	: దేవర
నిడదవోలు	
వీ మ్యాక్స్	: దేవర
రాధాకృష్ణ	: దేవర
శ్రీగణపతి	: స్వాగ్
దేవరపల్లి	
శ్రీరామ్‌నాథ్ సినీ మ్యాక్స్	: దేవర
త్రినాథ్ సినీ మ్యాక్స్	: దేవర